నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
పేజీలు 8
బుధవారం | 18 ఫిబ్రవరి 2026








# షెల్టర్ జోన్‌గా టిడిపి

-ఆస్తులు కాపాడుకోవడానికి పసుపు పాట

## అధికారం వస్తేనే అంతా మాదే

- ప్రతి పక్షంలో కానరాని విశ్వ నేతలు
- ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడికి బంధువర్గం,,,
- అసలైన టిడిపి కార్యకర్తలకు నిరాశ
- పరిచయాలు అడ్డం పెట్టుకొని దోచేయడమే లక్ష్యం
- టీడీపీకి అవకాశవాదులతో ఒరిగేది ఏమిటో

తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కనీసం వారి ఉనికి కూడా కనిపించదు. అధికారంలోకి వస్తే మాత్రం అప్పటివరకు కనిపించని కొంతమంది నేతలు తామే చంద్రబాబుకు రాజకీయాలు నేర్పామని, లోకేష్ నిర్దేశం చేస్తున్నామని చెప్పుకుంటూ తమ ఆస్తులు కాపాడుకోవడానికి అటు పార్టీ నీ ఇటు కార్యకర్తలను పణంగా పెట్టీ మరి పని చేస్తున్నారు.పాలిటిక్స్ లో పంపకాలు ఉంటే ఎలాఉంటుందో కడప జిల్లా రాజంపేట నియోజక వర్గాన్ని చూస్తే ఇట్టే అర్థం అవుతుంది.ఇసుక గూడు కట్టుకున్నట్టు టీడీపీ పార్టీ నీ బలోపేతం మిగతా 2లో













## నైపుణ్యాలున్నవారే
# పోటీలో ముందుంటారు

-శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి
-ఆచార్య బెల్లం కొండ రాజశేఖర్



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్:** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక జ్ఞానంతో పాటు ఉద్యోగ నైపుణ్యాలను ఒడిసి పట్టుకున్న వారే ముందు వరుసలో నిలుస్తారని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఉద్బోధించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్, మ్యాజిక్‌బస్ సంస్థ ఆధ్వర్యంలో యూనివర్సిటీ విద్యార్థుల ప్రయోజనార్థం 'ఉద్యోగ నైపుణ్యాలపై 8రోజుల శిక్షణ తరగతుల'ను విశ్వవిద్యాలయ ఉపకులపతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# కిరాతకం..

## వడిశలంక పల్లిలో టిడిపి నాయకుడు డీలర్ కృష్ణారెడ్డి దారుణ హత్య





* విచక్షణా రహితంగా గొంతు కోసి హత్య చేసిన దుండగులు
* భూ తగాదాలే హత్యకు కారణం అంటున్న బంధువులు
* హత్యా ఘటనతో ఉలిక్కిపడిన గాలివీడు ప్రజలు
* డాగ్ స్క్వాడ్ టీమ్ తో ఘటన స్థలాన్ని జల్లెడ పట్టిన పోలీసులు
* కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**గాలివీడు,మేజర్ న్యూస్:** ఆయన అందరికీ సుపరిచితుడు. గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ షాప్ డీలర్గా కొనసాగుతూ ప్రజలతో మమేకమై జీవిస్తున్నాడు. టిడిపి అంటే ఎనలేని అభిమానం బంధువులతో భూ వివాదాల తప్ప మరే ఇతర వివాదాలు ఆయనకు లేవు. సాధారణ జీవితం గడుపుతున్న ఆయనను గుర్తుతెలి యని వ్యక్తులు అత్యంత కిరాతకంగా పండబెట్టి గొంతు కోసి హత్య చేసిన సంఘటన గాలివీడు మండలం గోరం చెరువు పంచాయతీ వడిసెల వంక పల్లెలో చోటు చేసుకున్నది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే గాలివీడు మండలం,గోరాన్ చెరువు గ్రామం,వడిశలంకకు చెందిన టిడిపి నాయకుడు మరియు డీలర్ మృతుడు కృష్ణారెడ్డి ఆయన భార్య లక్ష్మీదేవితో కలసి గాలివీడు పట్టణం గేటు నాలుగురోడ్ల కూడలి వద్ద నివాసముంటూ వడిశలంక పల్లిలో ఉన్న భూములు,మామిడి తోటలు తామే స్వయంగా చూసుకునే వారు.అయితే మంగళవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో మామిడితోటకు మందులు పిచికారీ చెయ్యాలని బాబా ఫక్రుద్దీన్ అనే కూలీని తోటవద్దకు రమ్మని చారవాణి ద్వారా సమాచారం మిగతా 2లో

# పేదల సొంత ఇంటి కల సాకారం ఎప్పుడో

- టిడ్కో గృహాలు ఉగాదికి అంటున్న పాలకులు
- ఎనిమిదేళ్లుగా పూర్తికాని పనులు
- నిరీక్షణలో లబ్ధిదారులు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** అసమర్థ ప్రభుత్వాల ఏలుబడిలో పేదల సొంతింటి కల సాకారం కావడం మృగ్యంగా మారింది. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదల, మధ్య తరగతి కుటుంబాలు అద్దె ఇళ్లలో నివసిస్తూ ఆర్థికంగా చితికి పోతున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు ఉండాలని భావించడం అత్యాశ కాదు. ప్రభుత్వాలు పేదలకు నివాస గృహాలు అందిస్తామంటూ చెప్పడం కొత్త కాదు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రతి రాజకీయ పార్టీ అర్హులందరికీ ఉచిత గృహాలని నొక్కి వక్కా నించడం దశాబ్దాలుగా ఉన్న మాటే. కానీ ఆచరణలో ప్రభుత్వాలు తమ హామీని నిలబెట్టుకోవడంలో విఫలం అవుతుండటం గమనార్హం. ఫలితంగా పేదోడి సొంతింటికల కలగానే మిగిలిపోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందిన ఎర్రగుంట్ల పురపాలికలో నిరుపేదల సంఖ్య అధికంగా ఉంది. వీరు బాడుగ ఇళ్లలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అద్దెలు భారీ మొత్తాల్లో ఉండడంతో మిగతా 2లో





## గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై నిరసన

**-తహసీల్దార్ జిల్లా ఉపాధ్యక్షులు వినతి**



**రాజుపాళెం, మేజర్ న్యూస్:** గ్రామ రెవెన్యూ అధికారులు సహాయకులు సర్వేయర్లు సమస్యల పరిష్కారానికి మంగళవారం తాహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు ఏపీ అమరావతి రెవెన్యూ జేఏసీ పిలుపు మేరకు జిల్లా ఉపాధ్యక్షులు జల్లి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన వీరామ సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు గ్రామ రెవెన్యూ అధికారులు సహాయకులు గ్రామ సర్వేయర్లురీ సర్వేలో పాల్గొనే వారికి స్వర్ణ గ్రామ అటెండెన్స్ యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు ఖాళీగా ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలన్నారు రీసర్వేలో పాల్గొనే వారికి స్వర్ణ యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలకు పంచాయతి కార్యదర్శులకు ఆదేశించినప్పటికీ మినహాయింపు అమలు కావడం లేదు అన్నారు గ్రామ రెవెన్యూ అధికారులు సర్వేయర్లు కుడిడిఓ గా వేతనాలు మంజూరు చేసే విధానాన్ని తాహశీల్దార్ కు ఇవ్వాలన్నారు కొత్తగా వచ్చిన గ్రామ రెవెన్యూ అధికారులు సర్వేయర్లకు వేతనాల మంజూరు గ్రామ పంచాయతి కార్యదర్శికి డిడి ఓ గా ఇవ్వడం జరిగిందన్నారు ఆ విధానాన్ని మార్పు చేయాలన్నారు ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తాహశీల్దార్ కు విజ్ఞప్తి చేశారు

## గియోర్డానో బ్రూనో కు జెవివే ఘన నివాళులు



**కడప టౌన్, మేజర్ న్యూస్:** గియోర్డానో బ్రూనో జయంతి సందర్భంగా జన విజ్ఞాన వేదిక కడప జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు మాదాల రాము లు మంగళవారం బ్రూనో గోడ పత్రాలు ఆవిష్కరించారు .ఈ సంధర్భంగా మాదాల రాము, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూ కేంద్ర సిద్ధాంతం సత్యం అని ఒప్పుకోలేదని ఫిబ్రవరి 17, 1600లో ఇటలీలోని క్యాంపులో డిఫియరీ అనే కూడలిలో బంధించి చర్చి మతాధికారులు సజీవదనం చేశారు. చివరి నిమిషంలో కూడా 52 ఏళ్ల బ్రూనో తన నమ్మకాలు "సత్యం" కాదని ఒప్పుకోమన్నారు, నిరాకరించిన బ్రూనోను సజీవదహనం చేసారు. అతని దహనానంతర బూడిదను టైబర్ నదిలో కలిపేశారు. "సూర్య కేంద్ర సిద్ధాంతం సత్యం" అన్నాడు, "విశ్వం అనంతం, దానికి కేద్రం ఉండదు" అన్నాడు...భూ కేంద్ర నిరాకరణ, "దేవుని సృష్టిని నిరాకరించడమే".ఈ నమ్మకాలు ఆ రోజున అప్పటికి మానవాళికి తెలిసిన అత్యంత విప్లవకరమైన ఆలోచనలు అని 1870 లో ఎంగెల్స్ తన "డైలెక్ట్స్ ఆఫ్ నేచర్" లో రాశారు.బ్రూనో సజీవదహనానంతరం 400 సం తర్వాత చర్చి " బ్రూనో సజీవ దహన విషయంగా "ఇది ఒక "దురదృష్టకరమైన ఘటన" అని ప్రకటించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీనివాసరాజు, సువర్ణ లత, శ్రీనాథ్, వెంకటసుబ్బయ్య మొదలగువారు హాజరయ్యారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి



**సంబేపల్లి మేజర్ న్యూస్:** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మంగళవారం సంబేపల్లి మండలంలో చోటుచేసుకుంది పోలీసుల వివరాల మేరకు కలికిరి మండలం కురవపల్లి గ్రామం పరపట్లకు చెందిన చామంజుల చంద్ర (79) కలకడ మండలంలో జరిగిన సిద్దేశ్వర స్వామి ఉత్సవాలకు వెళ్లి తిరిగి సంబేపల్లి మండలం దేవపట్ల గ్రామం పోతువాండ్లపల్లి లోని బంధువుల ఇంటికి నడుచుకుంటూ వస్తున్నట్లు తెలిపారు. మార్గమధ్యలో దేవ పట్ల గ్రామం ఎస్టి కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో చంద్ర అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నైపుణ్యాలున్నవారే పోటీలో ముందుంటారు

**(మొదటి పేజీ తరువాయి)**ఆచార్య బెల్లం కొండ రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ,, ఉద్యోగం పొందాలంటే ఇంటర్వ్యూ లో మనల్ని మనం ప్రెసెంట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని తర్వాత జరగబోయే ప్లేస్మెంట్ డ్రైవ్ లో ఉద్యోగం సాధించి సంస్థకి గర్వ కారణంగా నిలవాలని సూచించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థులు భవిష్యత్తు ఉద్యోగులుగా కావాలని ఆకాంక్షించి వి..సి. ఎనిమిది రోజుల శిక్షణను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ భారతి మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థుల ప్రయోజనార్థం శిక్షణ ఏర్పాటు చేశారన్నారు. శిక్షణా తరగతులకు మ్యాజిక్ బస్ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ వెంకట్ ప్రసాద్ , ట్రైనర్లు గురు సాయి, సంధ్యా,ముస్తఖీన్, సుబ్రహ్మణ్యం,మోహన్, శేఖర్ బాబు,హాజరై ఉద్యోగానికి అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను తొలిరోజు అందించారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ సభ్యులు డా. మురళీధర్ రెడ్డి సుశీల్ కుమార్, డా.రాజశేఖర్, రాజశేఖర్, పి. హరినాథ రెడ్డి, శ్వేత, మ్యాజిక్ బస్ సంస్థ ప్రతినిధులు వివిధ శాఖల విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటి కల సాకారం ఎప్పుడో



**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వాల ద్వారా తమకు పక్కా గృహాలు కావాలని ఆశిస్తున్నారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టిడిపి ప్రభుత్వం టీడ్కో గృహ సముదాయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆమేరకు ప్రొద్దుటూరు రోడ్డులో రైతుల నుండి భూమిని కొనుగోలు చేసింది. 1584 మంది లబ్ధిదారులను ఎంపిక చేసింది. అపార్ట్మెంట్ తరహాలో టీడ్కో గృహాల సముదాయం పనులకు చర్యలు తీసుకుంది. లబ్ధిదారుల నుండి రూ.500,రూ.12,500, రూ.25,000 వేల చొప్పున కేటగిరీల వారిగా డిపాజిట్లను సేకరించింది. పునాదుల పనులు ప్రారంభం కాగానే ఎన్నికలు రావడం, వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం జరిగింది. లబ్ధిదారులైన పేదలకు తమ ప్రభుత్వం ఉచితంగా గృహాలను అందివ్వడం జరుగుతుందని లబ్ధిదారుల నుండి వసూలు చేసిన డిపాజిట్ మొత్తాలను వాపసు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆ సొమ్ము తిరిగి ఇవ్వలేదు గానీ గృహాలను పూర్తి చేసింది. ఆ ప్రాంత వాసులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన మిగిలిపోయింది. ఒక రూపాయి పుచ్చుకొని లబ్ధిదారుల పేరిట సంబంధిత గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా కొంత చేయగలిగింది. అలాగే మరి కొంతమందికి ఇక్కడే ఇళ్ల స్థలాలను కేటాయించి కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా వారికి కొంత మొత్తం అందేలా చేసింది. గత వైసిపి ప్రభుత్వం లబ్ధిదారుల నుండి రూ.30 వేల మేర డబ్బు స్వీకరించి కాంట్రాక్టర్ల ద్వారా నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టినప్పటికీ పెద్దగా ఒరిగిందేమీ లేదు. పునాదులకే అధిక వ్యయం అవుతున్న నేపథ్యంలో చాలా గృహాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. నాసిరకం నిర్మాణాలతో కొన్ని కట్టడాలు బీటలు వాలి దర్శనమిస్తున్నాయి. నిర్మాణ వ్యయం భారీగా పెరిగిన నేపథ్యంలో లబ్ధిదారులు కొందరు మాత్రమే అప్పో సప్పో చేసి తమ నివాస గృహాలను నిర్మించుకోగలిగారు. మిగిలిన వారి పరిస్థితి గందరగోళంగా మారింది. వీరి విషయంలో ప్రభుత్వం వద్ద కూడా సరైన సమాధానం లేదు. మొత్తంగా ప్రభుత్వ గృహాలకు సంబంధించి సరైన ప్రణాళిక లోపించడంతో అనేక ప్రశ్నలు, అనుమానాలు అనివార్యం అవుతున్నాయి. టిడ్కో గృహాలకు సంబంధించి ప్రభుత్వ ప్రకటన మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగనుంది. స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చేతుల మీదుగా పేదలు తమ సొంతింటి కలను సాకారం చేసుకోబోతున్నారు.

## కిరాతకం..

**(మొదటి పేజీ తరువాయి)** ఇచ్చి మృతుడు కృష్ణారెడ్డి ఒక్కడే ముందుగా మామిడితోట వద్దకు వెళ్ళాడు. మృతుడు కృష్ణారెడ్డి మామిడి తోటలో పైపులు మోస్తున్న సమయంలో అప్పటికే రెక్కీ నిర్వహించి మామిడితోటలో మాటువేసిన దుండగులు ఒక్కసారిగా కృష్ణారెడ్డిపై దాడి చేసి అత్యంత కిరాతకంగా గొంతుకోసి చంపేశారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో మామిడితోటకు మందు పిచికారీ చెయ్యడానికి వచ్చిన బాబా ఫక్రుద్దీన్ కు రక్తపు మడుగులో విగతజీవిగా పడివున్న కృష్ణారెడ్డిని చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు.వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా,ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు కృష్ణారెడ్డి హత్య గావింపబడ్డాడని గ్రహించివెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. కృష్ణారెడ్డి హత్య సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై నర్సింహారెడ్డి వెంటనే తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నాడు. కృష్ణారెడ్డి మృతదేహాన్ని పరిశీలించినా అనంతరం లక్కిరెడ్డిపల్లి సీ.ఐ కృష్ణంరాజు నాయక్ కు సమాచారం అందజేశారు, వెంటనే ఆయన కూడా సంఘటనా స్థలానికి చేరుకొని డ్రాగ్ స్కోడను రప్పించారు. డ్రాగ్ స్కోడాతో తనిఖీలు నిర్వహించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి మృతుని భార్య లక్ష్మీదేవమ్మ అభిప్రాయం తీసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డి పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు కృష్ణారెడ్డికి యోగాంజిల్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి అని ఇద్దరు కుమారులు కలరు వీరికి వివాహం అయ్యి మైసూరు పట్టణంలో నివాసమంటూ బెంగళూరులో వ్యాపారంలో చేసుకుంటున్నారు. కృష్ణారెడ్డి హత్య విషయం తెలుసుకున్న మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలందరూ ఆయన మృదేహాన్ని చూడడానికి సంఘటన స్థలానికి తరలివచ్చారు. ఈ హత్య ఒకరిద్దరూ చేసింది కాదని ముందే ప్రణాళిక ప్రకారం హత్య చేసినారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



**భూ వివాదాలె హత్యకు దారితీశాయా?**

మృతుడు కృష్ణారెడ్డికి వారి దాయాదులకు గత కొంతకాలంగా భూ వివాదాలు చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. భూ సమస్యలపై మృతుడి కృష్ణారెడ్డి గత కొంతకాలంగా పలుమార్లు రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**శోక సంద్రంలో కుటుంబ సభ్యులు**

కృష్ణారెడ్డి హత్య గావింపబడిన సంఘటనను చూసి వారి కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయినది. వారి భార్య లక్ష్మీదేవి కన్నీటి పర్యంతం అవుతూ కుప్పకూలిపోయింది. నా భర్తను చంపిన వాళ్లను పట్టుకొని శిక్షించాలంటూ పోలీసులను కంటితడ పెడుతూ వేడుకున్నది. తన భర్తను ఎందుకు హత్య చేశారు మీకు భూములు కావాలి అని మాకు ఒక మాట చెప్పి ఉంటే మొత్తం భూములు అన్ని ఇచ్చేవాళ్ళము భూముల కోసం తన భర్తను హత్య చేసి నన్ను అనాథలును చేస్తారా అంటూ ఏడుస్తున్న విధానాన్ని చూసి ఊరు జనమంతా దుఃఖంలో మునిగిపోయారు. కృష్ణారెడ్డిని హత్య చేసిన వ్యక్తులను వెంటనే పట్టుకోవాలని పలువురు కోరారు.

**విచారణ చేపట్టిన పోలీసులు**

కృష్ణారెడ్డి హత్యకు సంబంధించి పోలీసులు వెంటనే విచారణ చేపట్టారు. మృతుని భార్య లక్ష్మీదేవితో భూ తగాదాలకు సంబంధించిన విషయాలను వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ఈ మామిడి తోటలో ఎవరైనా ఉన్నారా అనే విషయాన్ని సెల్ టవర్ ఆధారంగా లొకేషన్ లను ట్రేస్ అవుట్ చేస్తున్నట్లు సమాచారం. కృష్ణారెడ్డి హత్య చేసిన విధానాన్ని బట్టి చూస్తే దాదాపుగా నలుగురికి పైని హత్యలో పాలు పంచుకున్నట్లు తెలుస్తుందని గ్రామస్తులు తెలిపారు.

## షెల్టర్ జోన్‌గా టిడిపి

(మొదటి పేజీ తరువాయి) **చేసేందుకు కొందరు కృషి చేస్తుంటే మరి కొందరు టీడీపీ నీ తమ స్వార్థం కోసం వాడుకుంటూ పేకమేడలా కూల్చేందుకు వైసీపీ లో ఉన్న తమ బంధువులను టీడీపీ లో చేర్చేందుకు భారీగా కృషి చేస్తున్నారని సమాచారం.మొన్నటి వరకు వైసీపీ వారికి సెల్టర్ జోన్ గా బీజేపీ ఉండడం,ఇప్పుడు వారు రెడ్ సిగ్నల్ ఇవ్వడం తో దోచుకున్నది దాచుకోవడానికి, కాపాడుకోవడానికి, తాము ఏం చేసినా బయటికి రాకుండా ఉండడానికి టిడిపిని షెల్టర్ జోన్ గా కొందరు టిడిపి నాయకులు తమ ఆప్తుల కోసం మార్చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.**

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఉన్నవాళ్లకి అన్నం పెట్టే దిక్కు లేదు కానీ బయట వాళ్లకి పరమాన్నం పెట్టేందుకు కొందరు బిల్డప్ నేతల అత్యుత్సాహం టిడిపి కార్యకర్తలకు శాపంగా మారుతుంది. ప్రతిపక్షంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఎటువంటి ఆదరణకు నోచుకోక కనీసం అధికారంలోకి వచ్చాక అయినా ఏదైనా మంచి జరుగుతుందేమో అనుకుంటున్నా టిడిపి కార్యకర్తలకు టిడిపిలోనే ఉన్న కొందరు అవకాశ వాదుల దెబ్బకు పడలి పోతున్నారని తెలుగు తమ్ముళ్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గంలో కొంతమంది ఇతర ప్రాంతాల నాయకుల పెత్తనాలు ఎక్కువ కావడంతో కార్యకర్తల పరిస్థితి అయోమయంగా మారింది. అది ఎంతలా అంటే తమ స్వార్థం కోసం టిడిపి కార్యకర్తల బతుకులు రోడ్డున పడేలా వ్యవహారం నడుస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. సెల్టన్ జోన్ గా మార్చేందుకు తీవ్ర కృషి కొందరు నాయకులు చేస్తున్నారని, నియోజకవర్గ కార్యకర్తలకు ఇష్టం ఉన్నా లేకపోయినా గతంలో వైసీపీలో చక్రం తిప్పి టిడిపి నాయకులకు నిద్ర లేకుండా చేసిన తాము మెచ్చిన తమ బంధుమిత్రులను టిడిపిలోకి తెచ్చి వారు గతంలో చేసిన తప్పులు బయటపడకుండా చేసేందుకు అనేకమంది పోస్ట్ మాన్ల అవతారం ఎత్తుతూ టిడిపిని సర్వనాశనం చేసేందుకు సిద్ధమయ్యారని నా నుండి వినిపిస్తుంది. కులమో ప్రాంతము ఆసరాగా చేసుకుని తమ పరిచయాలతో టిడిపిని బలోపేతం చేయడం అటు ఉంచితే ప్రస్తుతం అధిష్టానం పరిచయాలే రాజంపేటలో టిడిపి పాతాళానికి తొక్కేందుకు వినియోగిస్తున్న టిపికల్ పొలిటిషన్ ల దెబ్బకు కొందరు నాయకులు ఎక్కడున్నా వారికి ఎదురే లేకుండా పోతుంది. మరి తమ స్వార్థం కోసం టిడిపి పై ఆశలు పెట్టుకున్న తెలుగు తమ్ముల పొట్ట కొడుతున్న రాజకీయ వ్యవహారంపై అధిష్టానం దృష్టి సారించకపోతే ఎన్ని కమిటీలు వేసినా, ఎన్ని సదస్సులు పెట్టినా, ఆపరేషన్ కోవర్టుల దెబ్బకి ఆపరేషన్ సక్సెస్ పేషంట్ అవుట్ అనే పరిస్థితి నెలకొని ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ అవుట్ అనే నానుడు సదరు నాయకులకు అలవాటే అయినా కార్యకర్తలకు మాత్రం అలవాటు కాలేదని, టిడిపి నే నమ్ముకుని సర్వం కోల్పోయిన వారు కూడా నేడు అధికారంలోకి వచ్చాక గతంలో ఎప్పుడూ కానరాని నాయకుల ఆగడాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇలాంటి నాయకులకు పై అధిష్టానం దృష్టి సారించి కట్టడి చేస్తారో లేక తమ పేరు చెప్పి పైరవీలతో టిడిపికే ఎసరు పెడుతున్న చూసి చూడనట్టు వదిలేస్తారో వేచి చూడాలి

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తప్పనిసరి



**పుల్లంపేట మేజర్ న్యూస్:**పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామ రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి యస్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అన్నారు. భవిష్యత్తులో దీనినే ప్రమాణికంగా తీసుకునే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో రైతులందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ చేపట్టింది అసైన్డ్ పొలాలు మినహా సాగుభూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు ఈ క్రమంలో పీఎం కిసాన్ తో భవిష్యత్తులో వివిధ పథకాల అమలకు ఇది తప్పనిసరి కానుంది. ఇది ప్రయోజనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీలు, పంట బీమా, పంటల దిగుబడిలో విక్రయాలతో పాటు అవసరమైన పంట దిగుబడులు పొందడానికి ఈ సంఖ్య తప్పనిసరి కానుంది ఈ నేపథ్యంలో రైతులందరూ తప్పనిసరిగా తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు యూనిక్ ఐడియా సంఖ్య నమోదు ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను గ్రామాల్లోని ప్రతి రైతు సేవ కేంద్రాల్లో ఏడాది నుంచి వీఏ ఏ మరియు విహెచ్ఎ లు నిర్వహిస్తున్నారు. పుల్లంపేట మండలంలోని 6221 రైతులకు గాను 4132 మంది రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారు ఇంకా 2089 మంది రైతులు చేసుకోవాల్సి ఉంది అని తెలియజేశారు అని తెలియజేశారు రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాసుపుస్తకం వివరాలు ఆధార్ తో అనుసంధానమైన చరవాణి నెంబరు వివరాలు ఇస్తే సిబ్బంది నమోదు చేస్తారు అనంతరం రైతు ఇచ్చిన చరవాణి 11 అంకెల ప్రత్యేక విశిష్టత గుర్తింపు సంఖ్య వస్తుంది. ఇక ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో గ్రామ సహాయకులు నమోదు చేస్తున్నారని సంబంధిత పత్రాలతో సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు .

## కే,ఆర్ కంద్రిగ చామర్తి దసరాదా రాజుకి నివాళులు అర్పించిన ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని కె ఆర్ కంద్రిగ గ్రామానికి చెందిన చామర్తి దసరాదా రాజు గారు ఆకస్మిక మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన రూపానంద రెడ్డి , దసరాదా రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాల్గొని తమ నివాళులు అర్పించారు.



# ప్రశాంతంగా ముగిసిన సిరి బండి మహోత్సవం

### -వేడుకల్లో పాల్గొన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి





**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామ సమీపంలో వెలసిన గంగమ్మ చింతల సిరిబండి మహోత్సవ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. శివరాత్రి పండుగ ను పురస్కరించుకొని తుమ్మలపల్లి గ్రామ సమీపంలోని గంగమ్మ చింతలలో సిరి బండి మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంతో కన్నుల పండుగ ల నిర్వహిస్తారు. గత రెండు మూడు సంవత్సరాలనుంచి సిరి బండి మహోత్సవం కింద ఏదో ఒక ప్రమాదం జరుగుతూ ప్రజలు మృత్యువాత పడుతూ ఉండడంతో. మూడోసారి కూడా ప్రమాదం జరుగుతుందని గ్రామస్తులు భయపడుతున్న నేపథ్యంలో సర్పంచ్ అనూష మహేశ్వర్ రెడ్డిలో ఆధ్వర్యంలో గ్రామస్తులు అందరూ ఐక్యమత్యంతో ముందుకు రావడంతో సిరి బండి మహోత్సవ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని పార్న వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్న వేడుకల్లో పాల్గొన్న కడప ఎంపీ: మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామ సమీపంలో గంగమ్మ చింతల సిరిబండి మహోత్సవ కార్యక్రమం సందర్భంగా మంగళవారం తుమ్మలపల్లి గ్రామంలో పార్న వేడుకలను నిర్వహించారు. పార్న వేడుకలకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తొండూరు మండల వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ వైఎస్ మధు రెడ్డిలు పాల్గొన్నారు. సందర్భంగా గ్రామంలోని రామనాథ రెడ్డి గంగాధర్ రెడ్డి రమణారెడ్డి మోహన్ రెడ్డి సుబ్బారెడ్డి హేమంత్ రెడ్డి శివరామిరెడ్డి ఫైనాన్స్ బాబు రెడ్డిలతో పాటు సర్పంచ్ అనూష మహేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి వారి ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. సిరి బండి మహోత్సవం కార్యక్రమంలో 150 సంవత్సరాలు నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నందుకు గ్రామస్తులను ఆయన అభినందించారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయని గ్రామస్తులు ఆయనకు వివరించారు. ఈ ఏడాది ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరపడంతో గ్రామస్తులందరూ కలిసికట్టుగా సిరిబండి మహోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగల జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షుడు ఓతురు రసూల్ నల్లపురెడ్డి పల్లె అజ్జు గుట్ట భాస్కర్ రెడ్డి గంగరాజు సైదాపురం చంటి పులివెందుల పట్టణం బీసీ సంఘం అధ్యక్షుడు కార్తీక్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి, వేరుశెనగ పంటలు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలన



**కమలాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామంలో వరి మరియు వేరుశనగ పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది. డాక్టర్ సునీల్ కుమార్ , ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఏ ఆర్ ఎస్ ఊటుకూరు వారు కమలాపురం మండలంలోని పెద్దచెప్పలి దాదిరెడ్డిపల్లి , దేవరాజు పల్లి గ్రామాలలో వరి, వేరుశనగ పంటలను పరిశీలించినారు. వేరుశనగలో పొగాకు లద్దె పురుగు మరియు మొదలు కుళ్లు తెగులు ఉధృతి ఎక్కువగా ఉందని దీని నివారణకు నో వాల్యూరాన్ 1 ఎమ్మెల్ ఒక లీటరు నీటికి మరియు సాఫ్ 2.5 ఎం ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. వీటితోపాటు 19.19.19 ఒక లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. వేరుశనగ విత్తిన 40 నుంచి 45 రోజులు మధ్యకాలంలో జిప్సం ను ఎకరాకి 200 కేజీల చొప్పున వాడినట్లయితే గింజ నాణ్యత పరిమాణము మరియు నూనె శాతం పెరుగుతుందని తెలియజేశారు. కాండం తొలిచే పురుగు మరియు ఆకుముడత పురుగు నివారణ కొరకు కొరాజన్ 60 ఎశ్రీ ఒక ఎకరాకి పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియాను మోతాదుకి మించి వాడరాదని వాడినట్లయితే కలిగే దుష్ప్రభావాలను రైతులకు వివరించినారు ఈ పంట నమోదు ఫిబ్రవరి 20వ తేదీ న ముగుస్తుందని కావున పంటవేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్రీలత మరియు రైతులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం

### -అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవిబాబు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:**చేతులను శుభ్రంగా కడుక్కొని ఆహార పదార్థాలు తీసుకోవాలని, నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టరు రవిబాబు అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల కూటమి బాధ్యులు మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల ఆరోగ్యం పై చూపే ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శివప్రసాద్, అర్బన్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, టీబి సూపర్వైజర్ ఓబులేసు, ఉపాధ్యాయులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని పిహెచ్సి వైద్యులు డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగ మునిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పద్మనాభం, ఉపాధ్యాయులు హరికృష్ణ, హెల్త్ సెక్రటరీ గంగాభవాని లతోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I MAMILLA MAHESWAR REDDY (Old Name) residing at 55/36 PEDDA-CHOWTAPALLI, CHEMMUMIAPETA, KADAPA CITY, YSR District, AP., Here by declare that I have changed my name as MAMILLA UMA MAHESWARA REDDY S/O MAMILLA THIRUPAL REDDY.

# పేద విద్యార్థులకు 'గురుకుల విద్య' వరం

■ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి మారెడ్డి భరత్ రెడ్డి ■ పులివెందుల టీడీపీ కార్యాలయంలో గురుకుల ప్రవేశాల పోస్టర్ల ఆవిష్కరణ

**పులివెందుల మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ,భరత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ని, తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి గారి డా బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం



మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశా లకు సంబంధించిన ప్రచార పత్రాలను నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.అనంతరం రఘునాథరెడ్డి,మారెడ్డి భరత్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందిస్తున్న గురుకులాల్లో చేరేందుకు ఫిబ్రవరి 19వ తేదీ లోపు అర్హులైన విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని నియోజకవర్గంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్‌కు ఘనంగా సన్మానం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం తోటపల్లె గ్రామంలోని శ్రీ అచలానంద ఆశ్రమంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన రాయల జాతీయ మహాకవి సమ్మేళనంలో కృష్ణదేవరాయలపై కవిత వినిపించిన సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఘన సన్మానం అందుకున్నారు.రాయల భువన విజయం సాహిత్య వేదిక అధ్యక్షుడు బొల్లు రామ మోహన్, శ్రీ కృష్ణదేవరాయ ఫౌండేషన్ చైర్మన్ అల్లం రంగనాయకులు రాయల్, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింక సుబ్రహ్మణ్యం, తెలుగు కళావేదిక అధ్యక్షురాలు డాక్టర్ కోడూరు సుమన శ్రీ కలిసి హాజీ గౌస్‌ను శాలువా, ప్రశంసాపత్రం మరియు శ్రీకృష్ణదేవరాయ మెమొంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీరాజ్యసభసభ్యుడు ఎన్.తులసిరెడ్డి,రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్, పూర్వ అధికారభాషా సంఘంసభ్యుడు తవ్వవెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వై.వి.యస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు పరీక్ష సామాగ్రి అయిన ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్ కవర్, సార్పునర్, 205 మంది విద్యార్థులకు ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారి శోభ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శోభా మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షలకు అవసరమైన సామగ్రి అందచేయడం అభినందనీయమని అలాగే గత 3 సంవత్సరాలుగా ప్రొద్దుటూరు పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందచేసి వారిని ప్రోత్సహించడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ ఆదరణ సంస్థ మా పాఠశాలలో ఇటువంటి కార్యక్రమము నిర్వహించడం సంతోషమని తెలిపారు. ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గత 3 సంవత్సరాలుగా తను చదివిన సెయింట్ జోసెఫ్ పూర్వ విద్యార్థులైన 1996 వ బ్యాచు వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా తన చిన్ననాటి మిత్రుడు డాక్టర్ శ్రీరంజన్ సహకారముతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆదరణస్వచ్ఛందసేవా సంస్థ సభ్యులు రాంబాబు,లక్ష్మీనరసింహులు,దీపిక,ప్రతాప్ పాఠశాలవ్యాయామఉపాధ్యాయురాలు లక్ష్మీ పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో డివార్మింగ్ డే



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని బేస్తవారిపల్లి గ్రామంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జాతీయడివార్మింగ్ డే కార్యక్రమాన్ని యూపిహెచ్‌సీ. భాకరాపురం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 393 మంది విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలు అందజేశారు.కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డా. శాంతి కుమార్ పర్యవేక్షణలో, ఎంపీహెచ్ఈఓ ఎన్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డా.శాంతి కుమార్ మాట్లాడుతూ ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, రక్తహీనత మరియు పోషకాహార లోపం తగ్గి, వారి శారీరక మరియు మానసిక అభివృద్ధికి దోహద పడుతుంది అని తెలుపడమైనది.ఏఎన్ఎం ప్రేమలత విద్యార్థులకు మాత్రలు ఇచ్చి మింగించడమైనది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ



**పెండ్లిమర్రి,మేజర్ న్యూస్ :** నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హైస్కూల్ నందు డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పి హెచ్ సి పరిధిలోనిహైస్కూల్, ఎలిమెంటరీ స్కూల్స్, అంగన్వాడీ స్కూల్స్, ఇంటివద్ద ఉన్న పిల్లల కు మొత్తం 2725 మంది పిల్లలకు ఆల్బెండాజోలు మాత్రలు పంపిణి జరిగింది ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరము పిబ్రవరి, ఆగస్టు నెలలలోజరుగుతుంది.పిల్లలకు నులిపురుగుల వలనఎదుగుదల లోపించి రక్త హీనత ఏర్పడి శారీరక, మానసిక ఎదుగు దల లోపి స్తుందని భోజనము తినే ముందు చేతులు శుభ్రము చేసుకోవడం పరిశుభ్రమైన ఆహారం, ఆల్బండాజోలు మాత్రలు వాడడం వలన నులిపురుగుల నివారించ వచ్చునితెలిపారు, కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ఈశ్వర్‌రెడ్డిఎంపీ. హెచ్ఇఓ. రామప్రతాప్, సూపర్‌వైజర్‌రవీంద్రనాథ్, సిహెచ్ఓ మహేశ్వరీ, ఏఎన్ఎం, రేవతి,యశోదఆశాలు సారిక,స్రవంతి,సుబ్బలక్ష్మి,హరిత,మేరి పాల్గొన్నారు

# బుడ్డశనిగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** బుడ్డశనిగ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బుడ్డశనిగ పంటలను పరిశీలించారు. రైతు దంపతులు నాగులయ్య,ఈశ్వరమ్మలుతమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో బుడ్డశనిగ ప్రధానమైన పంట అని, దిగుబడి వచ్చిన ధర లేనందున రైతులు లబోదిబో అంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం కనీస ధర ప్రకటించిన మార్కెట్‌లో ఆ ధర లభించడం లేదన్నారు. దీనికి తోడు క్వింటా పై ఐదు కేజీల మేర తరుగు తీస్తున్నారన్నారు. అలాగే వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడునితో ఫోన్ ద్వారా తులసిరెడ్డి రైతుల గోడును వినిపించారు. ఆయా పంటలకు యూరియా అవసరం ఎంతైనా ఉందని, యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బ్లాక్ మార్కెట్లో యూరియా ధరను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. పెంచిన రసాయనిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# విద్యబాటలోనే విద్యార్థుల భవిత

**పీలేరు మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం ప్రభుత్వ పివిసి ఉన్నత పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి వాల్మీకిపురం మండల అభివృద్ధి అధికారి మురళి మనోహర్ రాజు మాట్లాడారు.రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరడంజరిగింది. నెల రోజుల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉన్నందున ప్రతి విద్యార్థి విద్య బాటలో నడిచి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ వాల్మీకిపురం మండలవిద్యాధికారివెంకటరత్నం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**చాపాడు మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి నెల 17వ తేదీ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 సంవత్సరము నుండి 19 సంవత్సరముల వయస్సు ఉన్న పిల్లలకు మరియు స్కూల్ కి వెళ్ళని పిల్లల అందరికీ ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలు ఉచిత పంపిణీ నిర్వహించడం జరుగిందని చాపాడు మండలం లోని నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి. ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగా నక్కల దిన్నె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ 1 సంవత్సరం నుండి 2 సంవత్సరముల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ 200 ఎం.జి (1/2 మాత్ర) మరియు 2 సంవత్సరముల నుండి 19 సంవత్సరముల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ 400ఎం.జి (1 మాత్ర) మధ్యాహ్నం భోజనం చేసిన 30 నిమిషాల తర్వాత మాత్రను నమిలి మింగించాలి అని తెలిపారు. ఆరోగ్యం బాగాలేక ఇతర కారణాల వలన 17వ తేదీన మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు మరల ఫిబ్రవరి 24వ తేదీన మాప్ అప్ కార్యక్రమంలో ఇవ్వటం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చేతుల శుభ్రతను గురించి వివరించారు.అనంతరం ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య మాట్లాడుతూఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం నులిపురుగులు వలన పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపం మరియు మానసిక శారీరక



ఎదుగుదల సమస్యలను అరికట్టడం, వంటివి ఉంటాయన్నారు.నివారణ:- ఆహారం తీసుకునే ముందు మరియు మలవిసర్జన జరిగిన తర్వాత చేతులు పరిశుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి. గోళ్ళు కత్తిరించుకోవాలి. మట్టిలో నడిచేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలి. శుభ్రమైన తాగునీరు తీసుకోవటం. తప్పని సరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య సూపర్ వైజర్స్ ప్రసాద్, భవానీ, ఉపాధ్యాయులు,యంఎల్ హెచ్ పిలు, ఎఎన్యం లు, అంగన్వాడీ కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

▪ 96.56 పర్సంటైలుతో మెరిసిన ముకేశ్ నాయుడు ▪ విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎన్టీఏ సోమవారం విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏజీఎం డాక్టర్ శ్రీనివాస్,డీన్ ఏ.తారకరామ నాయుడు,ప్రిన్సిపాల్ సురేష్ లు మాట్లాడుతూ ఈ ఫలితాలలో జి.ముఖేష్ నాయుడు 96.56 పర్సంటైలుతో చరిత్ర సృష్టించగా, బి.హేమమాలిని 93.33,పి.సాయి కీర్తన 90.95 పర్సంటైలుతో సత్తాచాటారన్నారు. వీరితోపాటు సోమేశ్ చంద్ర, రాహిత్య,రోహిత్ నాయక్,పునీత్,పుణేష్ అనే విద్యార్థులు మెయిన్స్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి అడ్వాన్సుడ్ పరీక్షకు అర్హత సాధించారన్నారు. మదనపల్లి చరిత్రలోనే ఇది ఒక సరికొత్త అధ్యాయమనివారు స్పష్టం చేశారు. డీజీఎం కొండలరావు పర్యవేక్షణలో ఇంతటి గొప్ప విజయం అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ ఫలితాలు నారాయణ విద్యాసంస్థల విద్యావిధానాలకి, అంకితభావానికి,విద్యార్థులపై తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధకు అద్దం పడుతుందన్నారు. ఈ విజయం వెనుక అధ్యాపకుల కృషి,విద్యార్థుల పట్టుదల దాగి ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి ముున్ముందు మరిన్ని అద్భుత విజయాలను అందుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జెఈఈ అడ్వాన్సుడ్ పరీక్షలోఈవిద్యార్థులుగొప్పఫలితాలు సాధించాలని తద్వారా జాతీయ సంస్థలైన ఐఐటి,ఎన్ఐటీలకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు.

# మైదుకూరులో ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**మైదుకూరు మేజర్న్యూస్:** మైదుకూరు పట్టణంలోని తెలుగుగంగా కాలనీలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) లో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన (ఎన్డిడి ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా మలేరియా అధికారి పి. మనోరమ మరియు మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి విద్యార్థినులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు వేసి అవగాహన కల్పించారు. పిల్లల్లో రక్తహీనతను నివారించి, వారి శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ మాత్రలు ఎంతో తోడ్పడతాయని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అదేవిధంగా మైదుకూరు జడ్పీ హైస్కూల్లో డాక్టర్ డి. సుమధుర విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసి, నులిపురుగుల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్, ఎంపీహెచ్వో శివశంకర్ రెడ్డి, సబ్యూనిట్ఆఫీసర్ బి.నర్సింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ డి.వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ నారాయణరెడ్డి,ఏఎన్ఎంలుఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులందరూతప్పనిసరిగాఈ అవకాశన్నివినియోగించుకోవాలని అధికారులు కోరారు.



# భాకరపేట జెసిఆర్ ఎడ్యువాలీ విద్యార్థులకు అరుదైన అవకాశం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రత్యక్ష సమావేశాల వీక్షణ



**పీలేరు మేజర్ న్యూస్ :** భాకరపేటకు చెందిన జెసిఆర్ ఎడ్యువాలీ పాఠశాల విద్యార్థులు ఫిబ్రవరి 14వ తేదీన అమరావతిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్శాసనసభ బడ్జెట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అరుదైన అవకాశాన్ని పొందారు. ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాసన సభలో జరుగుతున్న చర్చలను, బడ్జెట్ ప్రవేశపెట్టే విధానాన్ని,ప్రజాప్రతినిధులచర్చావిధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వారికి ప్రత్యక్ష అవగాహన కలిగింది. విద్యార్థులకు ఉపాధ్యాయులు అనిల్ కుమార్ నగీనా మార్గదర్శకత్వం వహించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగాసుమారు150 పాఠశాలలు ఈకార్యక్ర మానికి దరఖాస్తు చేసుకోగా, అందులో కేవలం22పాఠశాలలనుమాత్రమే ఎంపిక చేశారు. అందులో మా జెసిఆర్ ఎడ్యువాలీ పాఠశాల ఒకటిగా ఎంపిక కావడం మాకు ఎంతో గర్వకారణం. ముఖ్యంగా మా పాఠశాల భాకరపేటలో స్థాపించబడిన మొదటి ఏడాదిలోనే మా విద్యార్థులు శాసనసభను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం పొందడం మా అందరికీ ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇది మా విద్యార్థుల ప్రతిభకు, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనం" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్లు వినయ్ చైతన్య, కృష్ణ చైతన్య అకాడమిక్ కోఆర్డినేటర్ భువన మద్దతు అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్రఅభివృద్ధికోసం ఇలాంటి అవకాశాలను కల్పి స్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# జె.కొత్తపల్లిలో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం

**చింతకొమ్మదిన్నె మేజర్న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా జె.కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నులిపురుగుల కారణంగా పిల్లలలో రక్తహీనత, బరువు తగ్గడం, అలసట, చదువులో ఏకాగ్రత లోపం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఆల్బెండాజోల్ మాత్రలు సురక్షితమైనవి, ప్రభావవంతమైనవని, తల్లిదండ్రులు పిల్లలకు సమయానికి మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. చేతులు కడుక్కోవడం, గోర్లు చిన్నగా ఉంచుకోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పాటించడం ద్వారా నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందని వివరించారు. చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రెండు సార్లు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది పిల్లలకు లాభం చేకూరుతోందని పేర్కొన్నారు. ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రల పంపిణీ సక్రమంగా జరిగిందని తెలిపారు. కార్యక్రమంలోఆరోగ్యవిస్తరణ అధికారి వెంకటరత్నం మరియు ఆరోగ్య పర్యవేక్షకులు జనార్దన్ విద్యార్థులకు నులిపురుగులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా చేతులపరిశుభ్రతవ్యక్తిగతశుభ్రతప్రాముఖ్యతపైవివరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సామాజిక ఆరోగ్య అధికారి మైథిలి, ఎఎన్ఎమ్ మాదవిమాత్రలపంపిణీకార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. విద్యార్థుల హాజరు నమోదు చేసి ప్రతి ఒక్కరికి సురక్షితంగా మాత్రలు అందించారు. ఎంపీపీ పాఠశాల హెడ్మాస్టర్ జెడ్పీ హైస్కూల్ హెడ్మిస్ భాగ్యలక్ష్మి తమ సిబ్బందితో కలిసిపూర్తిసహకారంఅందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను క్రమపద్ధతిలో కూర్చోబెట్టి ఆరోగ్య సిబ్బందికి సహకరించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలకు కూడా పేగు పురుగుల నివారణపైసందేశం అందించారు. "ఆరోగ్యవంతమైన బాల్యం శక్తివంతమైన భవిష్యత్తుకు బాట" అనే నినాదంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సంబ ంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలను అభినందించారు



# ఉచిత కంటి అద్దాల పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** 2025వ సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు చేయించి మంగళవారం స్థానిక పవర్ హౌస్ రోడ్డు లోని హైస్కూలులో 29 మందికి, రాజబాట వీధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో 21 మందికి ఆఫ్తాల్మిక్ అధికారి కేజే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాముల పేట మరియు నడింపల్లి వైద్యాధికారులు డాక్టర్ శ్రీ భరత్, డాక్టర్ మురళీకృష్ణతో కళ్ళ అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ మంచి పోషక విలువలు కూడిన ఆహారంతో పాటు, క్రీడలు ఆడుతూ మంచి వెలుతురు ఉన్న ప్రదేశంలో మాత్రమే చదువుకుంటూ సెల్ ఫోన్లకి దూరంగా ఉండాలని సూచించారు. డిప్యూటీ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఇటుకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రమం తప్పకుండా కళ్ళ అద్దాలను వాడుకుంటూ ప్రతి సంవత్సరం జరిగే స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్స్ లో ప్రతి ఒక్క విద్యార్థి హాజరై వారి కళ్ళను పరీక్షించుకొని కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. 2025 వ సంవత్సరం కడప జిల్లాలో ఆప్తాల్మి క్ అధికారుల సేవలలో మొదటి స్థానంలో ఉన్నందుకు రఘురాంరెడ్డిని అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. తదుపరి రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం జూలై మాసం నుండి నవంబర్ వరకు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ ఆదేశాలతో ప్రతి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారులు మరియు జిల్లా అంధత్వ నివారణ సంఘం ప్రోగ్రాం అధికారుల పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. 2025 సంవత్సరంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్కూల్ పిల్లల పరీక్షలలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు, ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ మందికి కంటి వైద్య సేవలు అందించేదానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించడం కూడా జరిగినది. కావున కంటి పరీక్షలు జరిగే జరిగేటప్పుడు ఏ ఒక్క విద్యార్థి కూడా గైర్హాజరు కాకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డ్ హెల్త్ సెక్రటరీలు రాధా, సుశీలమ్మ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు చేయించుకోండి

▪ భూమిలోని పోషక విలువలు తెలుసుకోండి
▪ సిఫార్సు మేరకు ఎరువులు వాడండి
▪ వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి

**దువ్వూరు, మేజర్న్యూస్ :** రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోండి, భూమిలోని పోషక విలువలు తెలుసుకోండి, అధికారులు,శాస్త్రవేత్త ల సూచనల మేరకు ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పెద్దజొన్నవరం గ్రామంలో రైతులతో సమావేశమై అధిక యురియా వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పైన రైతులకు అవగాహన కల్పించారు. అధిక యూరియా వాడడం వలన పంట ఏపుగా పెరిగి పచ్చగా కనబడుతుంది కానీ తెగులు పురుగులు ఎక్కువగా ఆశిస్తాయి పంట నాణ్యత దెబ్బతింటుంది దిగుబడితగ్గిపోతుంది నిలువసామర్థ్యం కోల్పోతుంది భూమి చౌడుగా మారుతుంది అధిక యూరియా వాడడం వల్ల ఇతర పోషకాలు మొక్క తీసుకోకుండా చేస్తుంది, తద్వారా తెగులు పురుగుమందులు మిశ్రమ ఎరువులు వాడకం పెరిగి పెట్టుబడి ఖర్చు పెరిగే అవకాశం ఉంది. నీరు కాలుష్యం అవుతుంది అధిక యూరియా వాడిన పంట ఉత్పత్తులు తినడం ద్వారా మనుషులకు అనేక జబ్బులు వస్తాయి కావున భూసార పరీక్షలు చేసుకొని భూమిలో ఎన్ని పోషకాలు ఉన్నాయి, ఏ పంట వేస్తున్నాము,ఎంత మోతాదులో యూరియా మరియు ఇతర ఎరువులు వేయాలి సిఫార్సు మేరకు వాడవలెనని అలా చేస్తే పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని పంట నాణ్యత పెరుగుతుందని, మట్టి నమూనా సేకరణ ఎలా ఏ విధంగా చేసుకోవాలో పొలంలో రైతులకు చూపించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు సుప్రియ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# పోరుమామిళ్ల జడ్పీ హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** : పోరుమామిళ్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం డాక్టర్‌జయరాం ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆల్ బెండాజోల్ 400ఎస్త్ర మాత్రలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయరాం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఫిబ్రవరి మరియు ఆగస్టు నెలల్లో తప్పనిసరిగాఈమాత్రలు మింగి కడుపులోని నులిపురుగు లను నివారించుకోవాలని సూచించారు.నులిపురుగులు పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపి రక్తహీనత, పోషకాహార లోపం మరియు చదువుపై ప్రభావం కలిగిస్తాయని తెలిపారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు ఈ మాత్రలుతప్పనిసరిగాతీసుకోవాలనితెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబయ్య, సి.హెచ్. భార్గవి, ఏఎన్ఎం రేష్మఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్** : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా బ్రహ్మంగారిమఠం,పలుగురాళ్లపల్లె పీహెచ్సీ పరిధిలోని 8651 మంది పిల్లలకు మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ తెలియజేశారు.బి.మఠం పిహెచ్సి పరిధిలోని 6033 మంది పిల్లలకు గాను 5998 మంది పిల్లలకు మంగళవారం మింగించినట్లు ఆయన తెలిపారు.మండలంలో అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం ఒకటి నుండి 19 సంవత్సరాలవిద్యార్థులందరికీ ఆల్‌బెండజోల్‌మాత్రలను సంబంధిత ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అలాగే ఆయా పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల సమక్షంలో మింగించడం జరిగింది.అలాగే పలుగురాళ్లపల్లె పిహెచ్సి పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న 2653 మందిపిల్లలకుమింగించినట్లుడాక్టర్లుర్ఘూన్సీ,భానుశ్రీలు తెలియజేశారు. బి మఠం మెడికల్ ఆఫీసర్ సంపత్ కుమార్,ఎంపీహెచ్వో ఎం.వెంకటేశ్వర్లు, హెల్త్‌సూపర్వైజర్ పుష్పరాజ్,పీహెచ్ఎన్ వెంకటమ్మ,ఎం.పి.హెచ్.ఎస్ ఫిమేల్ సాలమ్మ,ఏం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎం లు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో హోమ్ కంపోస్టింగ్ అవగాహన కార్యక్రమం

### మునిసిపల్ కమీషనర్ నరసిం హారెడ్డి

**బద్వేల్ మేజర్ న్యూస్** : స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా బద్వేల్ పట్టణాన్ని జీరో వేస్ట్ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం మై గ్రీన్ బిన్ కార్యక్రమం ద్వారా హోమ్ కంపోస్టింగ్‌పై స్వచ్ఛ ఆంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్ వారి సహకారంతో 96 హోమ్ కంపోస్ట్ బుట్టలను ఉచితంగా పంపిణీ చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించబడిందిఅని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో తడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వెల్త్ మరియు వేస్ట్ లక్ష్యంసాధ్యమవుతుందనితెలిపారు.హోమ్ కంపోస్టింగ్ ప్రయోజనాల గురించి వివరిస్తూ తడి చెత్తను ఇంటి వద్దే ఎరువుగా మార్చడం ఆదాయ అవకాశాలు కల్పించడంతో పాటు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమణయ్య, సి ఎంఎం కళ్యాణ్ బాబు,శానిటేషన్ సెక్రెటరీ లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# నులిపురుగులు మాత్రలను ప్రతి ఒక్కరు వేయించుకోవాలి



**తొండూరు మేజర్‌న్యూస్** : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలు,ప్రాథమిక పాఠశాలలు, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలు ,జూనియర్ కాలేజ్ ,పాలిటెక్నిక్ కళాశాల, మరియు డాక్టర్ అంబేద్కర్ గురుకులం యందు 2900 మంది విద్యార్థిని, విద్యార్థులకు జాతీయనులిపురుగుల నివారణ దినం సందర్భంగా నులిపురుగుల నిర్మూలన కొరకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. అంబేద్కర్ గురుకులం యందు డివిజనల్ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి ద్వారా మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 6 నెలలకు ఒక్కసారి అందిస్తున్న నులి పురుగుల నివారణ కొరకు అందిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలి అన్నారు , దీనివలన రక్తహీనత , విరోచనాలు,చర్మవ్యాధులు రాకుండా చేయవ చ్చును. వయసుకు తగిన ఎత్తు, బరువు ఉండటం. చదువులోచురుకుదనం కలిగి ఉంటారనితెలిపారు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య మాట్లాడుతూచేతులశుభ్రత,మరుగుదొడ్లు వాడకం, ఆకుకూరలు,కాయగూరలు, పండ్లు కడిగిన తర్వాతనే వాడాలని ,సురక్షిత మంచినీటిని వాడాలని. పాదరక్షలు ధరించాలనితెలిపారు. ఈ కార్య క్రమంలో మండలఅభివృద్ధిఅధికారి విష్ణుప్రసాద్, డాక్టర్ శ్రావణ్ కుమార్, ప్రిన్సిపాల్ ఉషారాణి , డిప్యూటీ ఎంపీడి.ఓ,ఆరోగ్యకార్యకర్తలు నాగేశ్వరీ,సుజాత లు ఉపాధ్యాయసిబ్బంది.ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



# నులిపురుగు మాత్రతో ఆరోగ్య సమస్యలు దూరం..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలోని హైస్కూల్లు, ప్రైమరీ పాఠశాలల్లోని 5142 విద్యార్థులకు గాను 5017 మంది 97. 57% విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు కోసువారిపల్లి పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాదియా తెలిపారు. ఈ సందర్భంగా కోసువారిపల్లె హై స్కూల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆల్ బెండజోల్ మాత్రలు మింగడం వలన కడుపులోని నులిపురుగులు నశించి భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు ఉండమన్నారు. ఈ మాత్రలు మింగడం వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. అనంతరంఆమెవిద్యార్థులకుఆల్బెండజోల్ మాత్రలు పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో ఎంఈఓ త్యాగ రాజు,హెడ్మాస్టర్,అధ్యాపకులు, సిహెచ్ఓ ఆదిలక్ష్మి, ఏఎన్ఎం ప్రమీల, మేల్ వర్కర్ కృష్ణా నాయక్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నులి పురుగుల మాత్రులు పంపిణీ

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని అన్ని పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 15 సంవత్సరాల వయసు గల పిల్లల వరకు నులి పురుగు మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రలను మంగళవారం ఎంపీడీవో హరినారాయణ మరియు ఎంఈఓ వెంకటరమణ పిల్లలకు నులిపురుగు మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు గల పిల్లల వరకు నులి పురుగు మాత్రలు తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచితే నాలాంటి పెద్ద అధికారిగా ఎదుగుతారని విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థుల విద్యా బోధన, పాఠశాల అధ్యాపకుల పనితీరు, మధ్యాహ్న భోజన సౌకర్యాల పై ఆరా తీసి టెన్త్ సబ్జెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించి సరైన సమాధానాలు రాబట్టుకున్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో కష్టపడి చదివి టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసి కుకింగ్ కమిటీ తోబాటు ఆధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. విద్యార్థులకు .వారి వెంట పాఠ శాల ఉపాధ్యాయ బృందం, ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఖాజీపేటలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి శ్రీమతి దివిజ సంపతి ముఖ్య అతిథిగా హాజరై, డాక్టర్ ఏ. ఇళయ రాణి ఆధ్వర్యం లో పిల్లలకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని, మంగళవారం నాడు మండలంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ హైస్కూల్ ,జూనియర్ కాలేజీ,అంగన్‌వాడీ కేంద్రా ల్లోని 1 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఆల్బండజోల్



400 మి.గ్రా మాత్రలను భోజనం తర్వాత వేయడంజరిగిందనితెలిపారు.మండలంలో మొత్తం 10,666 మంది పిల్లలకు గాను, ఇప్పటివరకు 10,425మందికి(97.7%) మాత్రలు వేశామని, మాత్రలు వేసుకోలేకపోయిన పిల్లల కోసం ఫిబ్రవరి 24న 'మోప్-అప్ డే' నిర్వహించి అందరికీ మాత్రలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ ఏ. ఇళయ రాణి మాట్లాడుతూ.. పిల్లల్లో నులిపురుగులు ఉండటం వల్ల శారీరక, మానసిక అభివృద్ధి దెబ్బతింటుందని, ఈ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత తగ్గి, పోషకాల గ్రహణ శక్తి మరియు జ్ఞాపకశక్తి పెరుగు తుందని వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం,కాచివడపోసిననీటిని తాగడం, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడు క్కోవడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చని సూచి ంచారు.ఈ కార్యక్రమంలోఆరోగ్యవిస్తరణఅధికారి బి. నాగభూషణం, సబ్ యూనిట్ ఆఫీసర్, కేజీబీవీ ప్రిన్సిపల్ భార్గవి,ఆశానోడల్‌ఆఫీసర్‌అరుణ కుమారి, ఎంపీహెచ్ఎస్ బి.కృష్ణప్రియ, ఏ.శోభన్‌బాబు, సిహెచ్ఓ విజయభాస్కర్, కీర్తి,కళావతి,కాశీరత్నమ్మ మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కడప రిమ్స్‌లో 15 ఏళ్లుగా సేవలందిస్తున్న సానిటేషన్ స్వీపర్ల సమస్యలపై ఆందోళన



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడపలోని కడప గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఓపీ, ఐపీ బ్లాక్‌లలో పనిచేస్తున్న సానిటేషన్ స్వీపర్లు తమ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ తమకు ఉద్యోగ భద్రత కల్పించలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల వివరాల ప్రకారం 15 సంవత్సరాలుగా నిరంతర సేవలు చేస్తున్నప్పటికీ రెగ్యులరైజేషన్ చేయలేదని,50 సంవత్సరాలు పైబడిన కార్మికులను అన్యాయంగా విధుల నుంచి తొలగిస్తున్నారని,గత మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వెంటనే స్పందించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ అంశంపై రిమ్స్ డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి దృష్టికి కూడా ప్రతినిధులు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.



# ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు సబ్సిడీపై పండ్ల కవర్ల పంపిణీ



**రైల్వేకోడూర్, మేజర్‌న్యూస్;** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు పండ్ల కవర్లు సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని రైల్వే కోడూరు ఉద్యాన అధికారి భాస్కర్ తెలియజేశారు. ప్రభుత్వం మామిడి రైతులకు కవర్లను 50 శాతం రాయితీతో ఇస్తుందని, ఒక కవర్ రెండు రూపాయలవుతుందని, రైతు ఒక రూపాయి కడితే చాలని తెలిపారు. ఒక రైతుకు కనిష్టంగా 2500 కవర్లు గరిష్టంగా 30 వేల కవర్లు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. రైతులు పండ్ల కవర్ల కొరకై సంబంధిత రైతు సేవ కేంద్రం లోని ఉద్యాన మరియు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలియజేశారు. మామిడి పంటలో పండ్ల కవర్ల వినియోగం ఎందుకు వాడాలి? మామిడి పంట సాగులో ప్రధాన సమస్యలైనా మంగు/మసి తెగులు, పండు ఈగ, తామర పురుగులు, బూడిద తెగులు, మచ్చ తెగులు, కాయ తోలుచు పురుగు, పిండి నల్లి మరియు టెంక పురుగులు దాడిని నియంత్రించి నాణ్యమైన పండ్లు దిగుబడికి తోడ్పడుతుంది. ఎలా వాడాలి?పింద దశలో అనగా నిమ్మకాయ/కోడిగుడ్డు పరిమాణంలో పిందెలు ఉన్నప్పుడు పండ్ల కవర్ మధ్యలోకి పిందెలు వచ్చేలా పిందెలకు కవర్లు తొడిగి, కవర్లకు ఉండే తీగ సహాయంతో కవర్లను గాలి లోపలికి చొరబడకుండా పిందెనుండి మూడు సెంటీమీటర్లు పైన తొడిమికి కట్టవలెను. పండ్ల కవర్లు కట్టిన 50 నుండి 60 రోజుల తర్వాత కాయలను కోసుకోవచ్చును. ఉపయోగాలు: 1. మామిడి పండ్లను చీడపీడల బారిన పడకుండా కాయ నాణ్యతను పెంచుతుంది. 2. మామిడి పండ్లకు అధిక ఉష్ణోగ్రతలు, వర్షము, వడగండ్లు, గాలుల వల్ల





నష్టం వాటిల్లకుండా కాపాడుతుంది. 3. రసాయనిక మందుల వినియోగాన్ని తగ్గిస్తుంది. 4. కాయ రూపాన్ని అనగా రంగు, షైనింగ్ మరియు పరిమాణాన్ని మెరుగుపరుస్తుంది .5. మామిడి పండ్ల నాణ్యత ప్రమాణాలు పెరగడం వల్ల అంతర్జాతీయ ఎగుమతులకు అవకాశం లభిస్తుంది. 6. రైతులకులాభసాటి ధర లభిస్తుంది. అంతేకాకుండా 40 నుండి 50 రోజుల్లో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. 7.మామిడి పండ్లు పాడవకుండా ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.ఈ అవకాశాన్ని రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి మరియు పుల్లంపేట మండలాలమామిడిరైతులువినియోగించు కోవాలని రైల్వేకోడూరు ఉద్యాన అధికారి భాస్కర్ తెలిపారు.

# రాష్ట్రస్థాయిలో మాథ్స్‌లో సత్తా చాటిన శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని

బి. క్రిష్ణ నోహిత 2.వ.తరగతి



**బద్వేల్ మేజర్‌న్యూస్** : రాష్ట్రస్థాయిలోమాథ్స్‌లో సత్తా చాటిన శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం బి. క్రిష్ణ నోహిత 2.వ.తరగతి విద్యార్థిని చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూవిజయవాడలో 14-02-2026వ తేదీన విశ్వం ఎడిటెక్ అబాకస్ & వేదిక్ మాథ్స్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రతిభ పోటీ పరీక్షలను నిర్వహించడం జరిగినది. ఆ పరీక్షల యందు సుమారుగా 900 పైబడి విద్యార్థులు పాల్గొనడం జరిగినది. అయితే మన బద్వేల్ నుండి శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యందు చదువుతున్న విద్యార్థిని బి.కృష్ణ నోహిత, ఈ అమ్మాయి లక్ష్మిపాళెంలో వుండే సాధారణ రైతు కూలీ అయినటువంటి బసినైనగారి గోపాల్ నాగ వేణి దంపతుల కుమార్తె రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నందుకు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కాకా సుబ్రహ్మణ్యం యాదవ్ పాఠశాల గౌరవ సలహాదారుడు రామ్మోహన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించడం జరిగినది. అదేవిధంగా మిగతా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ కాక సుబ్రమణ్యం యాదవ్ ఈ అమ్మాయిని ప్రేరణగా తీసుకొని భవిష్యత్తులో మంచిగా చదివి మీ ప్రతిభకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తేవాలని తెలియజేయడం జరిగినది..

# ఆరోగ్యమే లక్ష్యంగా నులిపురుగుల నిర్మూలనకు విద్యాశాఖ,వైద్యశాఖ చర్యలు



**లింగాల మేజర్ న్యూస్**: లింగాల మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ప్రసన్న కుమార్ పర్యవేక్షణలో, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి సమన్వయంతో లింగాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించారు. మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు స్వయంగా మాత్రలు అందజేశారు.మండలంలో మొత్తం 4,119 మంది విద్యార్థులు నమోదై ఉండగా, అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు (జ్వరం, దీర్ఘకాలిక వ్యాధులు, తీవ్రమైన దగ్గు, జలుబు వంటి సమస్యలు ఉన్నవారికి) వెంటనే మాత్రలు ఇవ్వకుండా, ఈ నెల 24న నిర్వహించే మాప్-అప్ కార్యక్రమంలో అందజేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 3,974 మంది విద్యార్థులకు మాత్రలు ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత అత్యంత అవసరమని, భోజనం ముందు చేతులు కడుక్కోవడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం, ఆరోగ్య నియమాలను పాటించడం వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రంగనాథ్, సూపర్వైజర్ కుసుమకుమారి,ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్స్ వర్శిటీని సందర్శించిన సివిల్ పాలిటెక్నిక్ విద్యార్థులు

– భవన నిర్మాణాలలో నాణ్యత,సాంకేతికతపై అవగాహన



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ మదనపల్లెని మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సివిల్ విద్యార్థులు యూనివర్సిటీ విజిట్ లో భాగంగా సందర్శించారని వైస్ చాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా సి.యువరాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక నిర్మాణ సాంకేతికతలు,బిల్డింగ్ విధానాలు,నాణ్యత నియంత్రణ ప్రమాణాలు మరియు భద్రతా చర్యలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమన్నారు.డిప్లొమా విద్యార్థులు ప్రయోగశాల అనుభవం,ఫీల్డ్ ట్రైనింగ్ మరియు ఇండస్ట్రీ పరిజ్ఞానం ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.మిట్స్ విశ్వవిద్యాలయ సందర్శనలో భాగంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగంలోని స్ట్రక్చరల్ ఇంజినీరింగ్,జియోటెక్నికల్ ఇంజినీరింగ్, కాంక్రీట్ టెక్నాలజీ మరియు సర్వేయింగ్ ల్యాబ్‌లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రయోగశాలల్లో ఉపయోగిస్తున్న ఆధునిక పరికరాలు,నిర్వహిస్తున్న ప్రయోగాలు మరియు పరిశోధనా కార్యక్రమాలపై అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.నిర్మాణ రంగంలో నాణ్యత నియంత్రణ, ప్రయోగాత్మక నైపుణ్యాల ప్రాముఖ్యత మరియు ఉన్నత విద్యావకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు సివిల్ ఇంజినీరింగ్ రంగంపై మరింత అవగాహన పెంపొందించుకుని,భవిష్యత్తు లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు,ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ఉన్న విస్తృతఉద్యోగఅవకాశాలు, కాంట్రాక్టింగ్ రంగంలో స్వయంఉపాధిఅవకాశాలుకెరీర్‌అభివృద్ధి సాధ్యమని పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు నూరుల్లా బాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వైసెర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసిరామ్ నాయుడు,డీన్ – స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్, విభాగాధిపతి డాక్టర్ విజయకుమార్ నటేశన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు 'రథయాత్ర'ను ప్రారంభించిన గాలివీడు ఎంపీడీఓ



**గాలివీడు,మేజర్‌న్యూస్;** అన్నమయ్య జిల్లాలో బాల్య వివాహ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' కార్యక్రమం భాగంగా మంగళవారం ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ చేతుల మీదుగా "బాల్య వివాహ విముక్తి రథయాత్ర" వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..మండలంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల బాల్య వివాహాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందని, తద్వారా వాటిని అరికట్టవచ్చని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టడమే లక్ష్యంగా మండల పరిధిలో ఈ రథయాత్ర కొనసాగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిబ్బంది, రెడ్స్ సంస్థ సిబ్బంది శ్రీనివాసులు, భారతమ్మ, మల్లిక మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# దార్మిక విద్య ను సద్వినియోగం చేసుకోవాలి

ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్;** దార్మిక విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ధర్మనిది చారిటేబుల్ ట్రస్ట్ వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక జడ్పి ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు ,అధ్యక్షతన ధర్మనిధి ధార్మిక విద్య సేవా ఆధ్వర్యంలో సభ్యులు వెంకట శివ , సాయిరాం ,సునీల్ ,లు విద్యా సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్ట్ నిర్వహణ సమితి సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 22నుండి ప్రతి ఆదివారం, స్థానిక శ్రీ సోమేశ్వరస్వామీ, (శివాలయం )నందు సనాతన ధర్మంఆధారంగా విద్యార్థులకు దేవతార్చన, రామాయణం, మహాభారతం, సూర్యర్ఘ్యము, లాంటి శాస్త్రాలఅధ్యయనం, జపం, యోగా ఆత్మరక్షణ విద్య, ఆటలతోకూడినదార్మిక విద్యా సేవా కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. హిందూ కుటుంబ పెద్దలందరు మీ పిల్లలకు పవిత్రమైన ఈ ఆవకాశన్ని సధ్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్ లో బాలుర కు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి. గీతా మాట్లాడుతూ మన ఆరోగ్యం, మన భవిషత్తు, మన చేతుల్లోనే ఉంది అన్నారు. ప్రతి ఒక్క బాల బాలికలు ఆల్బెండజోల్ మాత్రలుతీసుకొనిచదువుపై ఏకాగ్రతను,నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూఈఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగడం వలన రక్తహీనతను, పోషకాహార లోకమును, ఆకలి మందగించము, నీరసము, కడుపునొప్పి నీ నివారించటం, వికారము, వాంతులు, బరువు తగ్గడం, జ్ఞాపక శక్తి లేకపోవడం వంటి వ్యాధులను నివారించవచ్చును అని తెలియజేశారు. వార్డు హెల్త్ సెక్రటరీ బి. పద్మావతి మాట్లాడుతూ హ్యాండ్ వాష్ గురించి తెలియజేశారు. సిర్డ్స్ సొసైటీ ప్రెసిడెంట్ ఎం.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండి బావి భవిష్యత్తులో మంచి ప్రయోజకులుకావాలనితెలియజేశారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గీతాఉపాధ్యాయులు,ఆరోగ్యకార్యకర్తలు,ఆశాకార్యకర్తలు,బాలురు పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల విద్యార్థుల విజయ ఘంటిక

### జేఈఈ అంటే బీరం – బీరం అంటే జేఈఈ

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నేడు విడుదలైన జేఈఈ మెయిన్స్ మొదటి ఫలితాల్లో 17 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ చూపించి ఫలితాల్లో మంచి శాతాన్ని సాధించారు.ఈ అద్భుతమైన గెలుపు సాధించిన విద్యార్థులు వరుసగా99.83 వరుణ్ సందేశ్ 99.61 షేక్ మోహమ్మద్ ఫైజాన్ 99.52 ఎం. వెంకట కార్తీక్ 99.28 కృష్ణ చైతన్య 98.79 భరత్ సాయి 98.31 వెంకట జేష్వాంత్ 98.18 శ్యామ్ 98.10 మోజిత్ 97.79 విజయేశ్వర్ 97.68 ప్రణీత్ 97.68 ప్రశాంత్ 97.37 భావన 97.30 నాగ సాయి చరణ్ 97.29 నితీష్ 96.72 సిద్ధార్థ 96.43 ఓబుల రెడ్డి 96.00 భార్గవి వరుసగా గెలుపు సాధించి బీరం విద్యా సంస్థల పేరును రాయలసీమ, ఆంధ్ర ప్రదేశ్ కాకుండా భారతదేశం అంతటా మారుమ్రోగేలా చేశారు.ఈ గెలుపును పురస్కరించుకొని బీరం విద్యాసంస్థల అధినేత మరియు కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు అయిన బీరం సుబ్బారెడ్డి మరియు చైర్పర్సన్ సరస్వతమ్మ మాట్లా డుతూ మా విద్యార్థుల యొక్క గెలుపును మేము ముందుగానే ఊహిం చడం జరిగిందని ఎందు కంటే బీరం కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ,శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయుల పట్ల మాకున్న విశ్వసనీయత, నమ్మకం అటువంటిదని అన్నారు. మరియు గెలుపు సాధించిన వారు అడ్వాన్స్‌లో కూడా ఇంకా మంచి ర్యాంక్స్ సాధించి దేశంలో గొప్ప గొప్ప కళాశాలలో ఐఐటి, ఎన్ఐటి లలో సీట్లు సాధించి విద్యను అభ్యసిస్తారు అన్నారు. వీరే కాకుండా మిగిలిన విద్యార్థులు కూడా మంచి ఫలితాన్ని సాధించడం జరిగిందని వారు ఈ సందర్భంగాతెలియజేశారు.ఈ విజయో త్సవంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జేఈఈ మెయిన్స్‌లో రాయలసీమలోనే అత్యధిక సీట్లు సాధించేఏకైక కళాశాల బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల అని అది బీరం విద్యార్థులకే సాధ్యమన్నారు. భవిష్యత్తులో లిజేఈఈ అంటే బీరంలి –లిబీరం అంటే జేఈఈ అనే పేరుచిరస్థాయిగా నిలిచి పోతుందని వారు విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా



పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత మరియు కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్‌కు ఒక కాలేజీలోనే కాదు పాఠశాల స్థాయి నుండి కూడా విద్యార్థులకు ఐఐటి,యన్ టి పరీక్షలకు బీరం విద్యాసంస్థల్లో ఒక సమగ్రమైన ప్రణాళికతో విద్యార్థుల స్థాయిని బట్టి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అందువలన విద్యార్థులకు ఇంటర్మీడియట్ జేఈఈలో సుల భతరంగా ర్యాంకులు సాధించడం జరుగుతుం దన్నారు. ఐఐటి రంగంలో రాణించి మీ గొప్ప ఆశయాలను,కలలను సార్ధకం చేసుకోవాలని ప్రతి విద్యార్థికి బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల మరియు కళాశాల ఒక అద్భుతమైన వేదిక అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయ ఫలాలను అందుకోవడం జరిగింది.

# కస్తూర్బా కళాశాలలో """నర్స "మ్మ నై...



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కస్తూర్బా కళాశాలలో గత ఏడు నెలలుగా ఏ.ఎన్ఎం. లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం.. రాత్రి సమయాల్లో కూడా వైద్యం కోసం పెండ్లిమర్రిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దాదాపు కిలోమీటర్ నుండి నడిచి వచ్చి చూపించుకుంటున్నట్లు తెలుస్తోంది... ఈ విషయంపై సంబంధిత అధికారిని ప్రశ్నించగా నోటిఫికేషన్ విడుదలై దాదాపు రెండు నెలలు కావస్తోందని మరి ఎవరినిఈపోస్టుకుసెలెక్ట్‌చేశారోలేదోతెలియదని సమాధానం ఇచ్చారు. అధికారులు త్వరగా ఈ పోస్టును భర్తీ చేసి విద్యార్థినుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు..

# విభిన్న ప్రతిభావంతుల సన్మాన సభ : స్టేట్ డైరెక్టర్ వీరభద్రుడు

**సిద్ధవటం, మేజర్‌న్యూస్;** రాయచోటి నియోజకవర్గం, రాయచోటి తాలూకా లో ఉండే దూదేకుల సంక్షేమ సంఘం మరియు దూదేకుల ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నూతనంగా ఉద్యోగంలో ప్రవేశిస్తున్న గ్రూప్ 1 గ్రూప్ 2 అభ్యర్థులను, అదే విధంగా 2025 లో డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని మరియు రాజకీయ పదవులు పొందిన వారిని, దూదేకుల ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా స్టేట్ నూర్ భాషా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు, స్టేట్ దూదేకుల సంఘం అధ్యక్షులు నాగూర్ వలి (మదనపల్లె ఆర్టిసి డిపో గౌరవ అధ్యక్షులు) పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తఫా , మనసూర్, సాయి లీల , పాలగిరి షర్మిలకి అదేవిధంగా పిడి ఇంకా చాలామంది ఉపాధ్యాయులకు సన్మాన గ్రహీతలకు సన్మానం చేయడం జరిగింది . ఈ సన్మాన కార్యక్రమానికి మదనపల్లి, కడప, రాజంపేట నుంచి నూర్భాషీయులు రావడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు మాట్లాడుతూ నూర్భాషీయుల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మనకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నదని మనలోని ప్రతిభను ప్రపంచానికి చాటే విధంగా అందరూ తోడ్పడాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మహిళా



అధ్యక్షురాలురెడ్డిబూకి,జిల్లా కార్యదర్శి రహిమాన్‌కి, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పగిడిపల్లి పక్కీర్ సాహెబ్‌కి ధన్యవాదాలు తెలియజేస్తూ గవర్నమెంట్ ఉద్యోగస్తులుగా కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్న వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి వారు మరింత అభివృద్ధిలోకి వస్తూ మన నూరు బాషీయుల కుటుంబీకులకు ఆదర్శ ప్రాయంగా నిలవాలని కోరుకున్నారు.

# అట్టహాసంగా బండలాగుడు పోటీలు

### ప్రారంభించిన తెదేపా నియోజకవర్గ టీడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్;** హత్యరాల కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం నాడు మహాశివరాత్రి సందర్భంగా హత్యరాల నందు నిర్వహించిన బండలాగుడు పోటీలను ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరై అట్టహాసంగా ప్రారంభించారు. వృషభరాజముల పోటీలను తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరాగా, పోలీసులుగట్టిబందోబస్తుఏర్పాటుచేశారు.ఈకార్యక్రమంలో ఆయన వెంటహత్యరాల మాజీ చైర్మన్ పూల నరసింహులు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్యనాయుడు,మాజీమండలఅధ్యక్షులుకోవూరుసుబ్రహ్మణ్యం నాయుడు, పూల బాలాజీ,ఆలయ డైరెక్టర్లు,గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# గోగు లక్ష్మీ భరత్‌కు డాక్టరేట్ ఘనంగా సత్కరించిన టీడీపీ, బలిజా సంఘ నాయకులు

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** గ్లోబల్ పీస్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందిన గోగు లక్ష్మీ భరత్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్, అమరప్ప, అలాగే బలిజా సంఘం నాయకులు పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోగు లక్ష్మీ భరత్ విద్యారంగంలో చేసిన సేవలు, సమాజాభివృద్ధికి అందించిన కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఆయన సాధించిన ఈ డాక్టరేట్ పట్టా యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్తులోకూడా విద్యా, సామాజిక రంగాలలోమరింతసేవలందించా లని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ సింహాల దెబ్బకు బెంబేలెత్తిపోతున్న పట్టణ ప్రజలు

### ద్విచక్ర వాహనాలను వెంబడిస్తున్న కుక్కలు పట్టించుకోని అధికారులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఏ వీధిలో చూసిన కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు ఇంట్లో నుండి బయటికి రావాలంటేనే భయంగా ఉందని ఆందోళన చెందుతున్నారు కుక్కలు ఎప్పుడు దాడి చేస్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో కుక్కల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఇస్లాంపురం బ్రాహ్మణపల్లి రోడ్డు మారుతి హాల్ శ్రీరామ హాల్ బైపాస్ రోడ్ పాత జూనియర్ కళాశాల అహోబిలాపురం డిగ్రీ కళాశాల రోడ్డు తదితర ప్రాంతాలలో కుక్కలు విరివిగా వీధులలో స్వైర విహారం చేస్తున్నాయి. ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా ఉండడంతో ప్రజలు భయాందోళన గురి అవుతున్నారు. రాత్రి సమయాలలో వాహనాలలో వెళ్తుంటే వాహనాలను సైతం వెంటపడుతున్నాయని వాహనా దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల్లో వేగంగా వెళుతున్నప్పుడు కుక్కలు సైతం వాహనాలను వెంబడిస్తూ ఉండడంతో వాహనదారులు ప్రమాదాల గురి అవుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు ఎక్కడ చూసినా స్వైర విహారం చేస్తూ ఉన్నప్పటికీ. సంబంధిత అధికారులు చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపాలిటీ పరిధిలో గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలను పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.



వాహనాలను వెంబడిస్తున్నాయి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి వాహనాల్లో వెళుతుంటే వెంట పడుతున్నాయి రాత్రి సమయాల్లో కూడా ఇళ్లలో నుంచి బయటికి రావా లంటేనే భయమేస్తున్నది సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడదల నుంచి ప్రజలను కాపాడాలి స్థానికుడు చక్రి .



అధికారులు చర్యలు చేపట్టాలి పులివెందుల మున్సి పాలిటీ పరిధిలో కుక్కలు గుంపులు గుంపులుగా ఉన్నాయి ఏ వీధిలో చూసిన కుక్కలు ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు అందువల్ల సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలి అంకిత్

# జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో.. శ్రీచైతన్య పూర్వ విద్యార్థిని

### హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని వీరపు శ్రావణి సాయి(99.891) టాప్ పర్సంటైల్ సాధించింది. దీంతో వేంపల్లె శ్రీచైతన్య కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థిని తల్లిదండ్రులువీరపురవిశంకర్(ఆర్మీరిటైర్డ్‌ఉద్యోగి), కొసినేపల్లి లక్ష్మి(ప్రభుత్వ ఉపాధ్యాయురాలు). జాతీయ స్థాయిలో జెఇఇ మెయిన్స్ 2006 ఫలితాల్లో టాప్ పర్సంటైల్ సాధించడం పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఎంఎస్ఎంఈ పరిశ్రమలు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకారం

- మిట్స్ ఐ.పీ.ఎఫ్.సి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) వారు మరియు తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ఆవిష్కరణ పథకం కింద (ఐపీ) ఇంటెలెక్చల్ ప్రాపర్టీ రైట్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంథిల్ కుమార్ ఆర్.జాయింట్ డైరెక్టర్,సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల అభివృద్ధి అధికారి విశాఖపట్నం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారంపై అవగాహన కలిపించారు. నూతన ఆవిష్కరణలు,సాంకేతిక అభివృద్ధి,వ్యాపార ప్రోత్సాహకము మరియు మార్కెటింగ్ పథకాల యొక్క ప్రయోజనాలను ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకొని పారిశ్రామికాభివృద్ధి సాధించాల న్నారు. చెన్నై ట్రేడ్ మార్క్స్ రిజిస్ట్రీకి చెందిన భౌగోళిక సూచికలు (జీఐ) మరియు కాపీరైట్ విభాగ అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.శివ కుమార్ మాట్లాడుతూ (జి.ఐ) ట్యాగ్ దరఖాస్తులపై ప్రత్యేకఅవగాహన కల్పిస్తూ,సంప్రదాయ ఉత్పత్తుల పరిరక్షణ మరియు అంతర్జాతీయ మార్కెట్ విలువ పెంపులో (జిఐ) రిజిస్ట్రేషన్ ప్రాధాన్యతను వివరించారు.పరిశోధనలకు సంబంధించిన పేటెంట్ దాఖలు విధానంపై సమగ్ర ప్రదర్శనిస్తూ, డ్రాఫ్టింగ్ ,దాఖలుపరిశీలన మరియు వాణిజ్యీకరణ దశలు మరియు ఆవిష్కరణలకు మేథోసంపత్తి రక్షణ అవసరాన్ని వివరించారు.వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్యాపకులు డాక్టర్ ఆర్.వంశీ కృష్ణ మరియు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి.ఉమా మహేశ్వరీ మాట్లాడుతూ ఆవిష్కరణలకు మేథోసంపత్తి రక్షణ అవసరమని తెలిపారు.కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ (ఎఫ్.ఏ.సి) ప్రొఫెసర్ ఆర్.ఉషా,ప్రోగ్రామ్ సమన్వయకర్త ప్రొఫెసర్ పీ జ్యోత్స్న,డీన్ - ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి,మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ కన్వీనర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసిరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్ పి.శివయ్య,పరిశోధకులు,పారిశ్రామికవేత్తలు,వివిధ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ప్రతినిధులు,వివిధ కళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొన్నారు.



# చిన్నారి రిషిక ప్రియా హత్య ఉదంతం తనని కలచివేసింది

- ఎబిసి పౌండేషన్ పౌండర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆవేదన - నిందితుడిని అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** :
అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెలో వెలుగు చూసిన బాలిక రిషిక ప్రియా (7) సంవత్సరాలు దారుణ హత్య ఉదంతం తనను కలచివేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థ కఠినమైన వైఖరిని అవలంభించాలని ఏబీసీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి డిమాండ్ చేశారు. మంగళవారం మదనపల్లె పట్టణం, నీరుగట్టువారి పల్లి,కాట్లాటపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు గోపీనాథ్ కుమార్తె రిషిక ప్రియాపై ఓ మానవ మృగం,సమాజం తలదించుకునే విధంగా, చిన్నారిని చిదిమేసి,దారుణ హత్యకు పాల్పడిన సంఘటన దుర్మార్గమైన చర్య అని ఆయన ఆరోపించారు.ఇలాంటి ఘటనలు సమాజంలో



బాలికలు,మహిళల పట్ల అభద్రత పెంచుతాయని పేర్కొన్నారు.ఇటీవల కాలంలో మత్తు పదార్థాలు, గంజాయి విక్రయాలు,వినియోగం పెరగడం వల్ల రోజురోజుకు నేరాలు,ఘోరాలు పెరగడానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.మదనపల్లెలో బాలికమృతికికూడాగంజాయి కారణం కావచ్చునని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వము మరియు పోలీసు యంత్రాంగం రిషికప్రియ సంఘటన నుండి మేల్కొని,మత్తుకు, వ్యసనాలకు బానిసైన వారికి కనువిప్పు కలిగించే విధంగాచర్యలుచేపట్టాలనివిజ్ఞప్తి చేశారు. రిషిక ప్రియహత్యకుకారణమైననిందితుడుపట్లప్రభు త్వం కఠినంగా వ్యవహరించి,ఇలాంటి సంఘటన లకు పాల్పడే వారికి ప్రభుత్వ వైఖరి హెచ్చరిక కావాలన్నారు.ప్రశాంతతకు మారుపేరైన మదన పల్లెలో ఇటీవలజరుగుతున్నసంఘటనలు దిగ్భ్రా ంతికిగురి చేస్తున్నాయని,జిల్లా కేంద్రంగా మదనపల్లె చరిత్రకు భంగంకలగకుండా,శాంతిభద్రతల పరి రక్షణలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉం డాలని కోరారు.చిన్నారితల్లిదండ్రులకు ఆభగవం తు డు మనోధైర్యంకల్పించాలనిప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# వాహనదారుల ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించిన సీఐ రామకృష్ణ

**బద్వేల్ మేజర్‌న్యూస్** : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వాహనదారుడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం నూతనంగా బాధ్యతలు చేపట్టిన అర్బన్ సిఐ రామకృష్ణ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రధాన నాలుగు రోజుల కూడలి నందు పరిశీలించారు. అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని అడిగి వాహనదారులు ఇబ్బందులకు గురి కాకుండా ఎలాంటి ప్రణాళిక చేపడితే ట్రాఫిక్ సమస్యలు తీర్చగలుగుతామని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నేషనల్ హైవే కి పక్కన మనుసంధానం కావడంతో భారీ సంఖ్యలో



వాహనాలు ప్రయాణించడం ఒక సమస్య అయితే పట్టణంలో మోటార్ వాహనాలతోనే ప్రజలు ఇష్టానుసారంగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా ఎలా పడితే అలా వాహనాలు నిలపడంఫ్రీ లెఫ్ట్‌లో వాహనాలు వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యేక ప్రణాళికతో నేషనల్ హైవే రహదారుల్లో ఫ్రీ లెఫ్ట్ లో వాహనాలు వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తామని ఈ సందర్భంగా వాహనదా రులకు తెలిపారు. పట్టణంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ ను పాటించలన్నారు. రానున్న రోజులలో ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులకు సీసీ కెమెరాల ద్వారా ఫైన్ వేసే విధానం కూడా త్వరలో అందుబాటులోకి రానున్నదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది సుధాకర్ హోంగార్డు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డీ వార్మింగ్ డే



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** :
చారిత్రాత్మకమైన బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ డి వార్మింగ్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 19 ఏళ్ల లోపు వయసువాళ్లకి నులిపురుగుల సమస్య ఉంటుందని,కడుపులో నులిపురుగులు ఉన్న పిల్లలలో సరిగా ఎదుగుదల ఉండదన్నారు. ఉదర కోశంలోనులిపురుగులుచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. అన్నం తినేముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం,వేడి పదార్థాలనే తినడం,మితాహారం పాటించడం,అదివరకే ఉదరంలో నులిపురుగులు ఉన్నట్టు గమనిస్తే ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా దీనిని అధిగమించవచ్చని ఆమె పేర్కొన్నారు.మనదేశంలో నులిపురుగులపై జనాల్లో అవగాహన తక్కువగా ఉండటం వలన నులిపురుగులను నివారించి చిన్నపిల్లలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వమే ముందుకొచ్చి పాఠశాలల్లో,కళాశాలలో విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నదని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమం చివరలో స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి విచ్చేసిన సిబ్బంది నర్స్ నరసమ్మ కళాశాలలోని డిగ్రీ ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు నోట్లో వేసి మింగించారు.కార్యక్రమంలో ఎన్.సి.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.చిన్నారెడ్డి,ఇతర అధ్యాపకులు,పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి. భైరవ ప్రసాద్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్** : పోరుమామిళ్ల మండలంలోని జగనన్న కాలనీలకు, మౌలిక వసతులు కల్పించాలని అలాగే గుంటూరు బాపనయ్య కాలనీ (జి.బినగర్‌కాలనీ) కాలనీలో ఉన్నటువంటి పేదల ఇండ్లకు పన్నులు, డోర్ నెంబర్లు, మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో కార్యాలయంలోని ఏవో కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ జగన్ మోహన్ రెడ్డి 2019లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగనన్న అనే పేరుతో వేలాదిగా కాలనీలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా పోరుమామిళ్ల మండలంలోని టౌన్ పరిధిలో 1263 సర్వే నెంబర్లు మరియు 913 సర్వే నెంబర్లుల్లో జగనన్న అనే పేరుతో రెండు కాలనీలుగా ఏర్పాటు చేసి పేద ప్రజలకుగూడునివ్వడం జరిగింది.ఆకాలనీలలో ఆ రోజు నుండి ఇంతవరకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు లేవన్నారు. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం స్పందించిఆ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని భైరప్రసాద్ డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఎంపార్టీ నాయకులు కుసలూరి రవి, గుడెమె సోమయ్య, ప్రకాష్, ఆలీ భాష , కేవిపిఎస్ మండల నాయకులు రమేష్ కుమార్ మహిళ నాయకురాలు దస్తగిరమ్మ, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# నారుపల్లె వేణుగోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మైదుకూరు మేజర్‌న్యూస్** : దువ్వూరు మండలం చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన మాజీ వి యమ్ కీ.శే నారుపల్లె జయ రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ, మాజీ సొసైటీ డైరెక్టర్‌కీ.శే నారుపల్లె గంగమ్మ ల నాలుగవ కుమారుడు మాజీ ఉపసర్పంచ్ కీ.శే.నారుపల్లె వేణుగోపాల్ రెడ్డి మంగళ వారం మొదటి వర్ధంతి సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి భార్య నారుపల్లి పద్మావతి, కుమారులు మాజీ సర్పంచ్ నారుపల్లె జయ చక్రధర్ రెడ్డి, తరుణ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సహకారంతో మైదుకూరు పరిధిలో ని బస్టాండు , ఆలయాల వద్ద ఉన్న వృద్ధులు నిరాశ్రయులకు 50 మందికి నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అన్నం, పప్పు, స్వీటు, వడియాలు, రసం, పెరుగు, వాటర్ బాటిల్, అందించి వారి ఆకలి తీర్చడం జరిగింది. కీ,శే,నారుపల్లె వేణుగోపాల్ రెడ్డి ఆత్మ శాంతించాలని దేవుని కోరుకుంటున్నానుఅని అన్నారు. కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ బృందం బాలనాగిరెడ్డి, ఆర్ బి వెంకటరెడ్డి, తుమ్మల రాజేష్ కుమార్ రెడ్డి, ఇరగంరెడ్డి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లోప్రభుత్వం ఉచిత అడ్మిషన్ కల్పిస్తోంది

మండల విద్యాశాఖ అధికారులు..

**బద్వేల్ మేజర్‌న్యూస్** : కాశి నాయన మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యను ఉచితంగా అభ్యసించేందుకు నిరుపేద విద్యార్థులకు ఒకటవ తరగతిలో 25% ఉచిత అడ్మిషన్ లో ప్రభుత్వం కల్పిస్తోందని మండలవిద్యాశాఖ అధికారులు మహమ్మద్ షఫీ మరియు నిర్మల తెలిపారు. మండల ఎం ఆర్ సి కార్యాలయంలో 2026-2027 విద్యా సంవత్సరానికి ఉచిత అడ్మిషన్ల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు సూచించారు. ఈ నెల 20వ తారీకు నుంచి మార్చి 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉందని తెలియజేశారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలు అనాథలు హెచ్ఐవి బాధితులు దివ్యాంగులు మైనార్టీలు ఆర్థికపరమైన వెనుకబడిన వర్గాలు వారు గవర్నమెంట్ డాట్ ఏపీ డాట్ జివో వి అనే వెబ్సైట్లో గ్రామ వార్డు సచివాలయం నుంచి మండలాల ఎంఆర్సి నుంచి ఇంటర్నెట్ ద్వారా ఆన్లైన్ నమోదు చేసుకోవాలని తెలిపారు అర్హులైన విద్యార్థుల ఎంపిక కోసం వచ్చిన దరఖాస్తులు 25వ తేదీలాటరీతీసి ఫలితాలు వెల్లడిస్తారని తెలిపారు.

# బద్వేలు పట్టణంలో మౌళిక సదు పాయాలు మెరుగుపరి చేందుకు చర్యలు తీసుకోవాలి




## పట్టణ అభివృద్ధి సొసైటిఅధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటి సభ్యుల సమావేశంలో అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బద్వేలు మునిసిపాలిటీ ఏర్పడి 15 సంవత్సరాలు జరిగినా నేటికీ పట్టణం లోగల ప్రజలకు మౌళిక సదుపాయాల పూర్తిగా అందలేదని,శానిటరీ వర్కర్ల సంఖ్య పెంచి పారిశు ధ్యాన్ని మెరుగుపరచాలని,యన్.జి.ఒ కాలనీలో ఉన్న పబ్లిక్ పర్పస్ 96 సెంట్లలో పార్కు,లైబ్రరీ చెన్నంపల్లె వద్ద స్టేడియం ఏర్పాటు చేయాలన్నారు. ఆవాజ్ కమిటి పట్టణ అధ్యక్షులు యస్.ఎ.అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ పట్టణం లోని వీధుల రోడ్లు ఆక్రమణలకు గురవుతున్నాయని, రోడ్లు గుంతలు పడి,డ్రైనేజీలు లేక వాహనదారులు,పాదచారులు అనేక ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతు న్నారని, పట్టణంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు టైఫాయిడ్ లాంటి దోమకాటు జ్వరాలతో బాధపడుతున్నారని సంబంధిత అధికా రులు వెంటనే తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు .ప్రధాన కార్యదర్శి గురుమూర్తి మాట్లా డుతూ బద్వేలు పట్టణంలోని మైన్ రోడ్లలో సాయంత్రం 5 గంటల తర్వాత ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్నదని ప్రజలకు ప్రమాదాలు జరుగ కుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, పట్టణానికి మధ్యలో ఉన్న నాగులచెరువును మధ్యలో బుద్ద విగ్రహావిగ్రహాన్ని ఏర్పాటుచేసి వినోద పర్యాటక చెరువుగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటి గౌరవాధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు,కోశాధికారి పాలేటి శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు, గనుమంత రాజేష్ కుమార్,షేక్ మాహీర్ కార్యవర్గ సభ్యులు పాల్గొ న్నారు.ఈ కార్యక్రమంలో సాయి సరిత స్కూల్ కరస్పొండెంట్ రాము మరియు బిసి సంఘం నాయకులు వాకారామయ్య మరియు టెలిఫోన్ బాలయ్య మరియు చిన్న కేశం పల్లెమాజీ సర్పంచ్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం



**కేవి పల్లి మేజర్ న్యూస్ :** ఆదర్శ పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా ఆల్బండోజల్ మాత్రలను పంపిణీ చేసిన కేవి పల్లి మెడికల్ ఆఫీసర్, మండల ఎమ్ ఈ ఓ, ప్రిన్సిపాల్ : ఆదర్శ పాఠశాల కె వి పల్లె యందు నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా కేవిపల్లి ప్రాథమిక వైద్య సిబ్బంది పాఠశాల పిల్లలకు ఆల్బం డోజల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా ఎస్ రేష్మ మాట్లాడుతూ చేతులు పరిశుభ్రత ద్వారా రోగాలు నివారణ అవుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మాత్రలను వినియోగించుకోవాలి అన్నారు. మం డల విద్యా శాఖ అధికారి రెడ్డి బాషా మాట్లాడుతూ పెరిగిన గోర్లు కట్ చేసుకోవాలి, టాయిలెట్ వినియోగం తరువాత చేతులు పరిశుభ్రత చేసు కోవాలి అని, ప్రతి ఒక్కరూ మాత్రలు వినియోగి ంచుకోవడం వలన కడుపులో నులి పురుగులు నివారించబడుతాయు అన్నారు. ప్రిన్సిపాల్ డా మూడే శీను నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఎంతోఖర్చుచేసి 1నుండి19 సంవత్సరాల వయస్సు వారికి ఉచితంగా వినియోగించాలి అని అవకాశం కల్పిస్తోంది. దీనిద్వారా రక్త హీనత నివారించబడి, చదువు పట్ల ఆసక్తి పెరుగుతుంది అన్నారు.ఇంకా కార్యక్రమంలోపాఠశాల ఇంచార్జి చెన్నూరి బాలాజీ, కెమిస్ట్రీ లెక్టరర్ యండపల్లి బాలాజీ,సివిక్స్ లెక్చరర్ షేర్ బాను, వి భావన, ఏ యన్ యం సుమతి, ఆశ వర్కర్ కళ్యాణి మొదలగు వారు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




## ఏఐటీయూసీ

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** ఏఐటీయూసీ 12వ కడప జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పోరుమామిళ్ల జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ కార్మికులకు సిద్ధం కావాలన్నారు. అనం తరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ మాట్లాడుతూ 12 సంవత్సరాల బిజెపి పాలనలో కార్మికులకు అన్యాయం చేయడం తప్ప ఎలాంటి న్యాయం జరగలేదని వారు తెలిపారు. అలాగే నూటికి 85%అసంఘటితంగా కార్మి కులుగా పనిచేస్తున్న కార్మికులకు చట్టబద్రత కలిగిన 44 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మిక జీవితాలను నాశనం చేయాలనుకోవడం ఆలోచన బిజెపి ప్రభుత్వం విరమించు కోవాల న్నారు. ఈమహాసభలకు ఆశ, అంగన్వాడి, మధ్యా హ్న భోజనం, పంచాయతీ, గ్రీన్అంబాసిడర్, ఆటో, భవనం, స్కూల్ వాచ్మెన్, పెయింటర్స్, తోపుడు బండ్లు, మున్సిపాలిటీ, ఆల్విన్, హమాలి, సివిల్ సప్లై, విద్యుత్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఏఐటీయూసీ కడప జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు పీరయ్య, సఫా, మండల సహాయ కార్యదర్శి కేశవ, పంచాయతీ నాయకులు గురయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# 50 శాతం రాయితీతో ఫ్రూట్ కవర్లు

## మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ



**ఖాజీపేట మేజర్న్యూస్ :** మామిడి కాయలకు కవర్లు కట్టుకొనేందుకు ఉద్యాన శాఖ తరపున హెక్టారుకు రూ.15 వేల రాయితీ ఇస్తున్నట్లు మైదు కూరు ఉద్యానశాఖ అధికారి సి.రామకృష్ణ తెలిపారు. ఖాజీపేట మండలం లోని చెముళ్లపల్లి, సి.కొత్తపేట, చెన్నముక్క పల్లె గ్రామాల్లోని మామిడి తోటలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి పిందె నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు కవర్లు కట్టుకోవాలని సూచించారు.కవర్లు కట్టడం వల్ల కాయపై వచ్చే తామర పురుగులనష్టాన్ని నివారించవచ్చన్నారు. కాయ నాణ్యత పెరుగుతుందన్నారు. తద్వారా రైతుకు అధిక ఆదాయం వస్తుందని వివరించారు. ఆసక్తి గల రైతులు రైతు సేవా సహాయకులను సంప్రదించాలని కోరారు. మామిడి చెట్లు పిందె దశలో ఉన్నప్పుడు బుప్రోఫెజిన్ మందును 1.5 మి.లీ. ఒక లీటరు నీటిలో మరియు హెక్సాకోనజోల్ శిలీంద్రనాశినిని 2.0 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు

# విద్యార్థి దశ నుంచే విజ్ఞానం అవసరం




**కడప టౌన్, మేజర్న్యూస్:** విద్యార్థులు చిన్నతనం నుంచే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యా,వైద్య, సాంస్కృతిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్ బాష అన్నారు.నగరంలోని కాగితాల పెంటలో ఉన్న మహమూద్ స్కూల్ ఆవరణంలో మంగళవారం సైన్స్ ఫేర్ నిర్వహించడం జరిగింది.విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ లను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ వివిధ రకాల విజ్ఞాన స్టాల్స్ చాలా ఆకట్టుకున్నాయన్నారు. చిన్నతనం నుంచే విజ్ఞానం చాలా అవసరం అని విద్యార్థులు ఆ దిశగా ముందుకు వెళ్ళాలని సూచించారు.ప్రతి విద్యార్థి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ను స్ఫూర్తి తీసుకొని భారతదేశం పేరు ప్రఖ్యాతులు దశ దిశలా చాటాలని ఉద్బోదించారు. వివిధ రకాల ప్రాజెక్టులు అద్భుతంగా చేస్తున్న విద్యార్థులను ఆయన అభినందించారు

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి లో పనిచేస్తున్న లైన్ మాన్ చిన్న 50 సంవత్సరాలు ద్విచక్ర వాహనంలో పోతూ ఉండగా రెడ్డిపల్లి పెట్రోల్ బంకు వద్ద గుర్తు తెలియని వాహనం గుద్దడంతో మరణించినట్లు స్థానికులు తెలియజేశారు వివరాలు తెలియాల్సి ఉంది... సొంత ఊరు పుల్లంపేట మండలం రామక్కపల్లి

# 20వ తేదీ జరిగే రైతుసదస్సు జయప్రదం చేయండి: ఏవి. రమణ



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఆవరణలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు లబ్ధి చేకూరే సబ్సిడీల పైన అవగాహన కల్పించేందుకు ఉద్యానవన శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సతీష్ కుమార్ హాజరవుతున్నందున మైదుకూరు నియోజకవర్గం లోని రైతులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని మంగళవారం రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ నియోజకవర్గ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ, మండల, పట్టణ నాయకులు చొక్కం సంజీవ రాయుడు, తిరువాయిపాటి పాములేటి నరసింహ, కాన గూడూరు రామ్మోహన్, రైతులు అందె పెద్ద కొండయ్య గారి సుబ్బరాయుడు, ఓబుల్ కొండూగారి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చమ్మర్తి దశరధరాజు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కొరుముట్ల శ్రీనివాసులు



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు నిన్నటి రోజున ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా మృతి చెందిన కేఆర్ కండ్రిగ గ్రామ వాస్తవ్యులు చమ్మర్తి దశరధరాజు పార్థివ దేహానికి ఉదయం పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసన సభ్యులు కొరుముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, కొండూరు సుదర్శన్ రాజు, శివకుమార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కృషి విజ్ఞాన కేంద్రంలో భారత్-విస్తార్ జాతీయ స్థాయి ప్రారంభోత్సవ ప్రత్యక్ష వీక్షణ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు నందు భారత్-విస్తార్ జాతీయ స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రైతుల ప్రయోజనార్థం ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించే కార్యక్రమం నిర్వహించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్లో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కృత్రిమ మేధస్సు ఆధారిత సమగ్ర డిజిటల్ వ్యవస్థతో పనిచేసే "భారత్-విస్తార్" మొబైల్ యాప్ మరియు వెబ్ పోర్టల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో కేవికే కార్యక్రమ సమన్వయకర్తడా. కె. అంకయ్య కుమార్ మాట్లాడుతూ, భారత్-విస్తార్ రైతుల కోసం రూపొందించిన సమగ్ర డిజిటల్ గేట్‌వేగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల సమాచారం, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరలు, పంటల సలహాలు, ఫిర్యాదు పరిష్కార సేవలుఅన్ని ఒకే వేదికపై, రైతుల స్వంత భాషలో అందుబాటులో ఉంటాయని వివరించారు. రైతులకు ఒకే డిజిటల్ వేదిక ప్రస్తుతం ప్రభుత్వ పథకాల వివరాలు వివిధ వనరులలో చెల్లా చెదురుగా ఉండటం వల్ల రైతులు అర్హత, దరఖాస్తు, లబ్ధి స్థితి, ఫిర్యాదు పరిష్కారం వంటి అంశాలలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వాతావరణం, మార్కెట్ ధరలు, బీమా, మట్టి ఆరోగ్య సమాచారం కూడా వేర్వేరు వనరుల ద్వారా లభిస్తున్నాయి. భారత్-విస్తార్ ద్వారా ఇకపై రైతులు వేర్వేరు కార్యాలయాలు, వెబ్‌సైట్లు, యాప్‌లు లేదా మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. ఇది వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా రూపొందించబడిందని, చెల్లింపుల కోసం యుపిఐ విధానం లాగా కేంద్ర, రాష్ట్ర, సహకార వ్యవస్థలను అనుసంధానం చేస్తూ రైతులకు వ్యక్తిగతీకరించిన సలహాలు అందిస్తుందని తెలిపారు. సేవలు పొందే మార్గాలు భారత్-విస్తార్ 24 గంటలు అందుబాటులో ఉండే 'డిజిటల్ వ్యవసాయ నిపుణుడు'గా రెండు విధానాలలో సేవలు అందిస్తుంది. టెక్స్ట్ ఆధారిత చాట్‌బాట్ ద్వారా మాట్లాడే కృత్రిమ మేధస్సు సహాయకుడు 'భారతి' ద్వారా రైతులు గూగుల్ ప్లే స్టోర్‌లో లభించే మొబైల్ యాప్, వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ మరియు పి.యం.-కిసాన్, పి.యం. పంట బీమా వంటి యాప్‌లలోని వెబ్ లింక్ ద్వారా లేదా 155261 నంబర్‌కు సాధారణ ఫోన్‌ద్వారా సంప్రదించవచ్చు. ప్రారంభ దశలో అందుబాటులోనున్న సేవలు దశ1లో ప్రధాన 10 కేంద్ర పథకాల సమాచారం, పి.యం.-కిసాన్ మరియు పి.యం. పంట బీమా పథకాల లబ్ధి స్థితి తనిఖీ, ఫిర్యాదు నమోదు మరియు ట్రాకింగ్, పంటలు మరియు పశుసంవర్ధక సలహాలు, భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధారిత శాస్త్రీయ సూచనలు, వాతావరణ హెచ్చరికలు , మార్కెట్ ధరలు ,వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు అందుబాటులోఉంటాయి. ప్రారంభదశలో చాట్ బాట్ సేవలు ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఉండగా, ఫోన్ కాల్ ద్వారా 'భారతీయ ' హిందీ మరియు ఇంగ్లీష్‌లోఅందుబాటులోఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు డా. ప్రశాంతి, డా. వి. శిల్పకళ, డా. టి. మహేష్ బాబు, డా. కె. సాయి మహేశ్వరి, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది మరియు 50 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

# రిషిక ప్రియను హత్య చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

### ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గంగాధర్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం నీరగట్టు వారి పల్లి కాట్లాటపల్లి రోడ్లు లో నివసించు చేనేత కార్మికులు గోపినాథ్ కుమార్తె రీషిక్రప్రియ 7 సం 2వ తరగతి పై సభ్య సమాజం తలదించుకునే విధంగా కిడ్నాప్ అత్యాచారం అనంతరం హత్య చేసినటువంటి కులదీప్ ను వెంటనే కఠినంగా శిక్షించాలని డ్రగ్స్ కు గంజాయికి బానిసై జూలైగా తిరుగుతూ రిషి ప్రియ ఇంటికి ఎదురుగా ఉన్నటువంటి వ్యక్తి గతంలోనే ఇతను ఒక మహిళను కొడవలితో నరికి మరో మహిళను రేప్ చేయడానికి ప్రయత్నం చేసి ఇద్దరు ముగ్గురు మహిళలను రేప్ చేసి వేధించడం జరిగిందని ఇతనపైన అనేకమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు పట్టించుకోని ఉంటే ఈరోజు మదనపల్లిలో ఈ సంఘటన జరిగేది కాదని పోలీసులు సమాజంలో రౌడీషీటర్లు సంఘవిద్రోహశక్తుల పట్ల మెతక వైఖరి అవలంబించడం వల్ల ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్నాయని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు సభ్య సమాజంలో మానవ మృగాలు సమాజంలో నివసిస్తుండడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వీటిపై పోలీసులకు సమాచారం తెలిసిన సంఘవిద్రోహులు పట్ల మానవ మృగాల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు రాష్ట్రములో ఇలాంటి సంఘటనలు యదేచ్ఛగా జరుగుతున్నాయని వీటి పైన ఇప్పటికైనా చట్టాల లో పెనుమార్పులు రావాల్సిన అవసరం ఉందని రిషిక ప్రియా మృతికి కారణమైన కులదీప్ లో ఎన్కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు అభం శుభం తెలియని చిన్నారిని అతి కిరాతకంగా కిడ్నాప్ చేసి రేప్ చేసి హింసించి ఆపై హత్య చేసి తన ఇంట్లో ఉన్న డ్రమ్ములో దాసి ఉంచిన నిందితునిపై గతంలో చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు ఈ సంఘటన మదనపల్లి ప్రజలు చవి చూసే వాళ్ళే కాదని ప్రశాంతంగా ఉన్న మదనపల్లి పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడిందని ప్రస్తుత ప్రభుత్వం లో హోం మంత్రిగా ఉన్న ఒక మహిళ గౌరవనీయులు పెద్దలు అనిత గారు ఈ కేసును చాలెంజిగా తీసుకొని రిషిక కుటుంబానికి న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు.

# వారపు సంతలో రూముల నిర్మాణంతో పంచాయతీ ఆదాయానికి గండి

### రాజంపేట పార్లమెంటు అదికార ప్రతినిధి బాబు రెడ్డి




**పీలేరు మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో వారపు సంతలో అనధికారికంగా నిర్మించిన రూములతో పంచాయతీ ఆదాయానికి గండి పడిందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోట పల్లి బాబు రెడ్డి ఆరోపించారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి శ్రేణులతోసమావేశంలోఅయ్యారు. ఈ కార్యక్రమం పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారపు సంతలో సుమారు 30 రూములు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించి నట్లు మాకు సమాచారం ఉందని, పంచాయతీ అధికారులకు వివరణ కోరగా అందులో వచ్చే ఆదాయం పంచాయతీకి చేరడం లేదని అధికారులు తెలియ జేయడం జరిగిందని అన్నారు. నిరుపయోగంగా నిర్మించిన రూములతో వారపు సంతకు వచ్చే రైతులు కూరగాయలు అమ్ము కోవడానికి స్థలం లేక, ఆరాకొరా స్థలంలో రోడ్డు మీద కూర్చొని వ్యాపారం చేస్తున్నారని. దాంతో వారపు సంతలోకి వచ్చే ద్విచక్ర వాహన దారులు, ఆటోల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగు తుందని, రైతులు, చిరు వ్యాపారులకు స్థానం కల్పించి, సంబంధిత అధికారులువారపు సంతలో ఉన్న అనధికారికంగా నిర్మించిన రూములపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని ఉపయోగంలోకి తీసుకొస్తూ గ్రామ పంచాయతీ కు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు అంకాలమ్మ ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణా రెడ్డి, ప్రముఖ టీడీపీ నేత పోలిశెట్టి సురేంద్ర, (సాపల సూరి), పురుషోత్తం రెడ్డి,రెడ్డి ముని, చెన్నారెడ్డి కాలనీ హరి, క్రాంతి,వెంకి, ఎర్ర సీను తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీలల సంక్షేమం కొరకు నిండు భరోసా కూటమి ప్రభుత్వం

### తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ భాష

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మైనార్టీల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిన కూటమి ప్రభుత్వం భరోసా కల్పించిందనితెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ భాష ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం 2025-26లో మైనార్టీల సంక్షేమానికి రూ.3,766 కోట్లు ఖర్చు చేసింది. తాజాగా 2026-27 బడ్జెట్లో రూ.6,090 కోట్లు కేటాయించింది అని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగావక్ఫ్ బోర్డును పునరుద్ధరించింది. ఇమామ్ లకు రూ.10,000లు, మౌజంలకు రూ.5,000లు గౌరవ వేతనంగా ఇవ్వడం మైనార్టీలపై కుటుంబ ప్రభుత్వం మైనార్టీల పట్ల ఎంతో నిబద్ధత ఉందని తెలియజేశారని ఆయన ఈ సందర్భంగా నాయకులను ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# నులిపురుగులు మాత్రలు మింగిస్తున్న వైద్యాధికారి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** నులిపురుగుల నివారణలో భాగంగా రాయవరం పీహెచ్ సి పరిధిలోని బెస్తపల్లి ఉర్దూ మరియు ఎంపీపీ స్కూల్ నందు మాత్రలు డాక్టర్ శేఖర్ రెడ్డి మింగించారు. ఈ సందర్బంగా విద్యా ర్థులకు వారిఆరోగ్యంపైఅవగాహనాకల్పిస్తూచేతులుశుభ్రంగా కడుగుకోవా లని. అందరు మరుగు దొడ్లు వాడాలని. నులిపురుగులువలన రక్త హీనత పోసక, ఆహారలోపం,ఆకలిమందగించడం,నీరసంఆందోళన కడుపు నొప్పి,వాంతులువీరేచనలు,బరువు తగ్గడంఉంటాయి.కావునప్రతి ఒక్కరు తప్పనిసరిగా 6నెలకుఒకసారి ఆల్బండాజోలు మాత్రలు మింగాలని చెప్పారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ ఈఓ వీర నారాయణ హెల్త్ ఎడ్యుకేటర్ సుగుణమ్మ, ఏఎన్‌మ్‌మెహరున్‌బీ,అమరావతి,సిహెచ్‌ఓ,సెల్మోహన్,ఆశరెస్మా పాల్గొన్నారు.

# జీ నరసింహపురం విద్యార్థి జేఈఈ మెయిన్స్ లో ప్రతిభ



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :**
బ్రహ్మంగారిమఠం మండలం జి నరసింహపురం గ్రామానికి చెందిన సానం భావన రెడ్డి అనే విద్యార్థి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 97.37 శాతం మార్కులతో తమ ప్రతిభను కనపరిచారు. దీంతో ఆ గ్రామ ప్రజలతో పాటు మండల వాసులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఆవిద్యార్థితండ్రిసానం శ్రీనివాసులు రెడ్డి ప్రస్తుతం పోరుమామిళ్ల డివిజన్ ఉద్యానవన శాఖ అధికారిగా పనిచేస్తున్నారు. పదవ తరగతి ఫలితాల్లో కూడా మంచి ప్రతిభ కనుపరిచారు. ప్రస్తుతం ఆవిద్యార్థిబీరంవిద్యాసంస్థలలోవిద్యను అభ్యసిస్తున్నది

# వాహనాల తనిఖీలో ఎస్సై నాగ తులసి ప్రసాద్

### హెల్మెట్, వాహన రికార్డ్స్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** కడపబి పులివెందుల రహదారి పెండ్లి మర్రి నాలుగు రోడ్ల కూడలి వద్ద మంగళవారం సాయంత్రం ఎస్సై తులసి నాగప్రసాద్ ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనదారులుతప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బండి రికార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ఉండాలన్నారు కారు నడిపే వారు సీట్‌బెల్ట్ ధరించి కారు నడపాలిఅన్నారు ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ రోడ్డు లోని రోటరీ ఐ హాస్పిటల్ సభా భవనంలో ఫిబ్రవరి 22 ఆదివారం నియోజక వర్గంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పురపాలక ఎయిడెడ్ మరియు అన్ ఎయిడెడ్ ప్రైవేట్ ఉన్నత పాఠశాలల 8,9 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించబడునని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, సెక్రటరీ షేక్ బాబా, ట్రెజరర్ దొంతు బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు లైఫ్ ఆఫ్ ట్రీ అనే అంశంపై తమ సొంతంగా చిత్రీకరించాలని, ప్రతి పాఠశాల నుండి 8వ తరగతి విద్యార్థులు 5 మంది 9 వ తరగతి విద్యార్థులు5మందిమొత్తం పదిమంది విద్యార్థులు పోటీలో పాల్గొనవచ్చునని వివరించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు డ్రాయింగ్ షీట్లు ఉచితంగాఇవ్వబడునని,రంగులుమాత్రంఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని సూచించారు. విజేతలకుఆకర్షణీయమైననగదుబహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేయబడునని తెలిపారు. ఫిబ్రవరి 21శనివారంసాయంత్రం 5.00 గంటల లోపు పేర్లు నమోదు చేసుకోవాలని, పేర్లు నమోదు చేసుకోవాల్సిన నంబరు రొటేరియన్ గండ్లూరు శ్రీధర శర్మ డ్రాయింగ్ కాంపిటీషన్ క్యాంపుకోచైర్మన్9542855150 అని సూచించారు.

# అత్తను హత్య చేసిన కేసులో అల్లుడు సూరిబాబుకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా

**2021లో ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో జరిగిన ఘటన - మంగళవారం తుది తీర్పు వెల్లడించిన ప్రొద్దుటూరు సెకండ్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి కే సత్యకుమారి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 2021లో ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషను పరిధిలో అత్తను హత్య చేసిన కేసులో అల్లుడు సూరి బాబుకు యావజ్జీవకారాగార శిక్ష, రూ. 10 వేలు జరిమానా విధిస్తూ మంగళవారం ప్రొద్దుటూరు సెకండ్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి కే సత్యకుమారి తీర్పు వెలువరించారు. ప్రొద్దుటూరు లోని వివేకానంద నగర్ కు చెందిన గ్రేసమ్మ (మృతురాలు) తన భర్తతో అభిప్రాయ భేదాల కారణంగా గత 8 సంవత్సరాలుగా శంకరాపురం గ్రామంలోని తన పెద్ద కుమార్తె వద్ద నివసిస్తూ ఉండేది. ఆమె రెండవ కుమార్తె భర్త అయిన నక్కలదిన్నెకు చెందిన సూరిబాబు (ముద్దాయి) కూడా తనకు డబ్బులు ఇవ్వాలని తరచూ గ్రేసమ్మతో గొడవపడుతూ ఉండేవాడు. 2021 మార్చి 2న గ్రేసమ్మ నక్కలదిన్నెలో ఉంటున్న రెండవ కుమార్తె ఇంటికి వెళ్ళింది. తిరిగి అల్లుడి టీవీఎస్ ఎక్సెల్ వాహనంలో శంకరాపురంగ్రామానికివెళ్తుండగామార్గమధ్యంలో డబ్బులవిషయమై ఆమెతోవాగ్వాదం చేశాడు. ఆమెనువాహనంపై నుంచి తోసి గొంతు నులిమి హత్య చేసి, కొర్రపాడు రోడ్డులోని టిడ్కో ఇండ్ల సమీపంలోఉన్నముళ్ళపొదల్లోశవాన్నిపడవేశాడు. గ్రేసమ్మనుహత్యచేసిన విషయాన్ని తన భార్యకు చెప్పాడు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన రూరల్ సీఐ నాగభూషణం, ఎస్ఐ లు శ్రీకాంత్, కెసిరాజు,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# చౌడేశ్వరీ దేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నవితరణ

- సేవాభావానికి నిలువెత్తు నిదర్శనం

**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** వాల్మీకిపురం పట్టణంలోని శ్రీ చౌడేశ్వరీ దేవి వృద్ధాశ్రమంలో మంగళవారం సేవా కార్యక్రమాలు హృదయాన్ని తాకేలా నిర్వహించబడ్డాయి.స్థానిక కొత్తపేట వీధికి చెందిన దాతలు పసుపులేటి శ్రీధర్,జ్యోతి,బోస్ సాయి వెంకట్‌ల జ్ఞాపకార్థం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, రొట్టెల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దాతల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో నిరాశ్రయులుగా జీవిస్తున్న వృద్ధులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. మన కున్నంతలో అవసరమైన వారికి చేయూతనివ్వడం ద్వారా జీవితానికి నిజమైన సార్ధకత లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలుమంజుల,దాతలకుటుంబ సభ్యులు మరియు



స్థానికులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సేవాభావంతో నిర్వహి ంచిన ఈకార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# పోషకాహార లోపం, రక్తహీనత వల్ల పిల్లల్లో నూలు పురుగులు

డా. వినయ్ కుమార్ రెడ్డి







**చెన్నూరు మేజర్ న్యూస్ :** పోషకాహార లోపం, రక్తహీనత కారణంగా పిల్లల్లో నూలు పురుగులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వినయ్ కుమార్ రెడ్డి అన్నారు.మండలంలోని కొక్కరాయపల్లి గ్రామంలో మంగళవారం జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు తప్పనిసరిగా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పిల్లల్లో కడుపులో నూలు పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం,రక్తహీనత, నీరసం వంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. దీనివల్ల శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నూలు పురుగుల నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రల ద్వారా నూలుపురుగులసంక్రమణనుసులభంగా నివారించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్య,హెచ్ఏ నరసయ్య, ఏఎన్ఎంసుధ, సిహెచ్‌వో బాబులమ్మ, ఆశ వర్కర్ లక్ష్మీదేవి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రిషిక ప్రియ హత్య ఘటన హృదయ విదారకం

– నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలి – చైతన్య స్వచ్ఛంద సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకి చెందిన ఏడేళ్ల చిన్నారి రుషిక దారుణ హత్య ఘటన హృదయ విదారకమని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని ఖచ్చితంగా ఉరితీసి న్యాయం చేయవలసిన బాధ్యత చట్టాలది మరియు ప్రభుత్వానిది మాత్రమేనన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా,ఇలాంటివి మరొకసారి జరగకుండా కఠిన కారాగార శిక్షలు ఏర్పాటు చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.హంతకుడు మాదకద్రవ్యాలను తీసుకుని చిన్నారిపై హత్యకు పాల్పడ్డాడని,ఈ మాదకద్రవ్యాలను నిర్మూలించే విధంగా మరింత అవగాహన కార్యక్రమాలను విద్యార్థి దశ నుండి చిన్నారులకు పాఠ్యపుస్తకాలలో వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఇలాంటి వ్యక్తులను గుర్తించే విధంగా బాలికలు చిన్ననాటి నుండే గుడ్ టచ్,బాడ్ టచ్ తెలియని వ్యక్తులతో ఎలాంటి పరిచయాలు పంచుకోవడం ద్వారా అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రుల నుంచి పాఠశాల నుండి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు.ఇలాంటి వ్యక్తులను ఫోక్సో చట్టం ద్వారా మరణశిక్ష విధించాలని ప్రజా సంఘాలతో కలిసి చిన్నారి కుటుంబ సభ్యులకు మద్దతు పలికారు.

# రిషిక ప్రయను హత్య చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గ కేంద్రంలో గాంధీ బొమ్మ దగ్గర మదనపల్లి లో జరిగిన రిషిక ప్రియ ను హత్య చేసిన వారిని మరణ శిక్ష విధించాలని కొవ్వొత్తుల నిరసన చేపట్టడం జరిగింది.బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా న్యాయం చేయాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్టియు టీచర్ యూనియన్ నాయకులు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు యువజన సమాఖ్య నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుమో స్టాండ్ యూనియన్ నాయకులుహాజరు కావడం జరిగింది.





# బద్వేల్ అర్బన్ సిఐ రామకృష్ణ ను కలిసిన టిడిపి నాయకుడు బాలిశెట్టి హరిప్రసాద్

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ అర్బన్ సిఐ గా బాధ్యతలు చేపట్టినరామకృష్ణ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో మీ సారధ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి బద్వేల్ పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ తరపున మెరుగైన సేవలందించాలని ఈ సందర్భంగా కోరుకుంటాన ని ఆయనకు తెలిపారు . ఈయన వెంట, టీడీపీ నాయకులు లాయర్ ప్రసాద్, టీడీపీ మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు కొంకుల రాంబాబు , టీడీపీ 16 వ వార్డ్ ఇంచార్జ్ లకిడి విజయ్ భాస్కర్ ,తెలుగు యువత నాయకులు కొంకులరవి మరియు జిలాని బాషా పాల్గొన్నారు.



# చోరికి గురైన ఇళ్లను పరిశీలించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు మండలంలో ఇటీవల జరిగిన చోరీ ఘటనకు సంబంధించి చోరికి గురైన ఇళ్లను డీఎస్పీ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చోరీ జరిగిన విధానం,దొంగలు ప్రవేశించిన మార్గాలు,అపహరించిన ఆస్తి వివరాలపై స్థానిక పోలీసు అధికారులతో చర్చించారు.ఘటన స్థలాన్ని క్లూస్ టీం ద్వారా పరిశీలింపజేసి,అవసరమైన ఆధారాలను సేకరించాలని ఆదేశించారు.చోరీ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకుంటామని డీఎస్పీ వెంకటేశ్వర్లు బాధితులకు భరోసా ఇచ్చారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,కాలనీలో అందరూ కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణారెడ్డి, క్రైమ్,క్లూస్ టీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







## మహాప్రసాద వినియోగంతో ముగిసిన ఉత్సవాలు

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. మూడు రోజులుగా జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలు మహా ప్రసాదవినియోగంతో ముగిశాయి. మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామి భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేసే కార్యక్రమమును ప్రారంభించారు అంతకుముందు బ్రహ్మంగారు నంది వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వగా ఈశ్వరి దేవి అమ్మవారు సింహ వాహనంపై రాత్రికి గజవాహనంపై ఊరేగి భక్తులకు కనువిందు చేశారు మహా ప్రసాదం కోసం భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

## పట్టణ అభివృద్ధి జరగాలంటే పన్నులు 100% రాబట్టాలి..!

### మున్సిపాలిటీ రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం..

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి.




**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీకి సంబంధించిన పలు రకాలపన్ను వసూలు పై మునిసిపల్ రెవిన్యూ సిబ్బందితో మునిసిపల్ ఆఫీస్ నందు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసిన మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసత్వరమే పన్నులు చెల్లించండి – పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించండిఅని సిబ్బందిని కోరారు.టాప్ 100 మొండి బకాయిదారుల జాబితా బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో త్వరలో ప్రదర్శన గా ప్రవేశపెడతామని అదేవిధంగా.యజమానులు అందుబాటులో లేకపోతే అద్దెదారులకు నోటీసులు.పన్నులు చెల్లించడం వల్ల పట్టణంలో రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలువంటిసేవలు మెరుగుదలకు తోడ్పాటు అవుతుందన్నారు. మొదట డిస్ట్రెస్ వారెంట్లు -- అనంతరం జప్తు ప్రక్రియ ప్రారంభం పన్నుల వసూళ్లకు సిబ్బంది తో 23 టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగింది. సిబ్బంది అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని మున్సిపల్ కమీషనర్ నరసింహరెడ్డి తెలిపారు.ఈ సమావేశం లో మేనేజర్ హరినాథ్ , రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు రఘునాథ్ రెడ్డి,షఫీ , మునిసిపల్ సిబ్బంది , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 20న ఎస్‌బివిఆర్ కాలేజీలో జాబ్ మేళా..

### ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి..




బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేలు లోని స్థానిక ఎస్. బి. వి.ఆర్ డిగ్రీ కళాశాల నందు జూన్ 20 వ తేదీన ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.।కె. వెంకట సుబ్బారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సి. విజయ్ వినీల్ కుమార్,ప్లేస్మెంట్ ఆఫీసర్ పి. శ్రీనివాసరెడ్డి ఇ.ఎస్.సి కోఆర్డినేటర్ మహాలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలో 13 కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. పదో తరగతి , ఇంటర్మీడియట్ ,డిగ్రీ ఆ పైన చదువుకున్న వారు తమ బయోడేటా తో పాటు సర్టిఫికెట్లను కూడా తీసుకుని జాబ్ మేళా కు హాజరు కావాలని ఆయన కోరారు. బద్వేలు పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7893574673, 9704940639 నంబర్లను ను సంప్రదించమని తెలిపారు .

# గంజాయి సారా డ్రగ్స్ అరికట్టడంలో ప్రభుత్వము విఫలమైంది..!

### అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘము ..ఫిబ్రవరి 26న బద్వేల్ లో సదస్సు

### డ్రగ్స్ ను వ్యతిరేకించి చంపబడిన పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి



**బద్వేల్ మేజర్ న్యూస్ :** గంజాయి సారా డ్రగ్స్ అరికట్టడంలో రాష్ట్రప్రభుత్వము విఫలమైంది అని ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూదేశం లో ఎక్కడ చూసినా మహిళలపై దాడులు. లైంగిక వేధింపులు. ఆడపిల్లలను కిడ్నాప్ లుజన్మనిచ్చిన తల్లి తండ్రులు అని కూడా చూడకుండా దారుణంగా చిత్రహింసలు.చంపడం రక్తసంబంధం పైన కక్షలు ఇవాన్నీ మద్యం డ్రాక్స్ కారణంగా. జరుగుతున్నాయని ఈ ఘోరాలపైన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు ఈ మధ్యకాలంలో గండికోటలో అమ్మాయిని చంపితే ఇంతవరకు చంపిన వారిని పట్టుకున్న పాపాన పోలేదు ఈ రకంగా ఆడవారిని చంపుతా ఉంటే ప్రభుత్వము విచారణ పేరుతో కేసులను పట్టించుకోకుండా వదిలివేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఇదే రకంగా ప్రభుత్వం కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐద్వాగ మహిళల సమీకరించి ఆందోళన చేపడతామని ఫిబ్రవరి 26 బద్వేల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా సదస్సు జరుగును. బద్వేల్ పట్టణంలో ఉన్న మహిళలందరూ సదస్సు కు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం పట్టణ గౌరవాధ్యక్షు లుకె. శ్రీనివాసులు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు గౌసియా బేగం బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షురాలు మోక్షమ్మ బాలమ్మ, మస్తాన్ బి, పోరుమామిళ్ల పట్టణ ఐద్వా నాయకురాలు బీబి, మేరీ, ఓబుళమ్మ, కమిటీ సభ్యులురాలు రోషమ్మ లక్ష్మి కాంతమ్మ, రామాలక్షుమ్మ, సుబ్బలక్షుమ్మ, సుప్రజ సీఐటీయూ పట్టణ కొకన్వీనర్ జూఎికొండయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సురేష్ బాబు పాల్గొన్నారు.

# 23వ వార్డులో వైఎస్ఆర్సీపి రచ్చబండ కార్యక్రమం

### – హాజరైన షమీమ్ అస్లాం, మనూజ రెడ్డి, జింకా వెంకటా చలపతి

### – ఘనస్వాగతం పలికిన వైసిపి యువనాయకులు సాయిశేఖర్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మున్సిపాలిటీలోని 23వ వార్డు పరిధిలో మంగళవారం వైఎస్ఆర్సిపి యువ నాయకులు సాయి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.పట్టణంలోని బెంగళూరు రోడ్డు,కేఎంఆర్ కాంప్లెక్స్ నందు నిర్వహించిన ఈ రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి,ఏపీఎండిసి కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అందాయని చెప్పారు.తన సతీమణి,కౌన్సిలర్ గిరిజ ఆధ్వర్యంలో 23వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు.పేదలకు నివాస గృహాలు,పింఛన్లు,రైతు భరోసా,విద్యా దీవెన,అమ్మ ఒడి,సున్నా వడ్డీ కింద రుణాలు,వసతి దీవెన వంటి పథకాలు అందాయని చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం పై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు.మళ్లీ ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకునే అవకాశాన్ని ప్రజలు కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో వార్డు పరిధిలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలపై సిపిఐ వినతి..



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : స్థానిక రైల్వే స్టేషన్ లోని సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం గుంతకల్ రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక రైల్వే స్టేషన్ లో ఒకటి రెండవ ప్లాట్ ఫామ్ లకు అదరపు షెడ్లు ఏర్పాటుకు రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా స్పందించినట్లు తెలిపారు. త్వరలో టెండర్లు ప్రక్రియ ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు. అలాగే నంద్యాల రేణిగుంట్ల డెమో రైలు ప్రస్తుతం ఉన్న డెమో రైలుకు టాయిలెట్ల సౌకర్యం డిజైనింగ్ లోనే లేనందువల్ల నూతనంగా టాయిలెట్లతో కూడిన రాక్ ను తొందరలో నడుపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కలమల్ల రైల్వే స్టేషన్ వద్ద ఉన్న అండర్ రైల్వే బ్రిడ్జి నాసిరకంగా ఉండడంతో ఆర్టీపిపి కార్మికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మరమ్మతులు చేయించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేనేపల్లె చంద్రమోహన్ రెడ్డి, సిపిజి జిల్లా కౌన్సిల్ మెంబరు మనోహర్ బాబు, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు వెంకట రాముడు సిపిఐ ఎర్రగుంట నాయకులు ధర్మానంద రెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య ఆలయానికి రూ 18,74,954 ఆదాయం

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్,: తంబళ్లపల్లె మల్లయ్య కొండ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి హుండీల ద్వారా భక్తులు రూ 18,74,954 లక్షలు ఆదాయం వచ్చినట్లు టెంపుల్ ఇన్స్పెక్టర్ శశి కుమార్, ఈవో ముని రాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట లు విలేకరుల తెలిపారు. మంగళవారం ఉదయం పోలీసులు, ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, అధికార పార్టీ నాయకులు, అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. సాధారణ హుండీ ద్వారా రూ 14,40,650, లక్షలు చదివింపులు ద్వారా రూ 28,000 వేలు, తాత్కాలిక హుండీ ద్వారా రూ 1,24,809 లక్షలు, టికెట్లు ద్వారా రూ 2,81,496 లక్షలు మొత్తం రూ 18,74,954 ఆదాయం సమకూరింది. నగదు తో పాటు బంగారు, వెండి వస్తువులు భక్తులు కానుకగా సమర్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్, టిడిపి నాయకులు తులసీదర్ నాయుడు, ఉత్తమ రెడ్డి, సోమశేఖర్, రామచంద్ర, కాలా నారాయణ, వెంకటరమణ, బాలకృష్ణారెడ్డి, నరసింహులు, శంకర, బిజెపి నాయకులు రమణ, లక్ష్మయ్య, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామి పాల్గొన్నారు.



## మార్చి 3న గౌర పౌర్ణమి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్; మార్చి 3వ తేదీ మంగళవారం స్థానిక అనీ బిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో గౌర పౌర్ణమి మహోత్సవం నిర్వహిస్తున్నామని ఇస్కాన్ ప్రతినిధులు నిరంజన్ గోవింద దాస్, వసుమన వెంకటేశ దాస్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలో రిలయన్స్ మార్ట్ వద్ద వున్న ఇస్కాన్ ఆధ్వర్యంలో మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో గౌర పౌర్ణమి మహోత్సవం, కృష్ణాష్టమి పర్వదినం నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ క్రమంలో ఈ సంవత్సరం మార్చి 3వతేదీ మంగళవారం గౌర పౌర్ణమి మహోత్సవం, దాదాపు 40,000 మందికి వెన్న లడ్డూ ప్రసాదం, 30,000 మంది అన్న ప్రసాదం ఏర్పాటు చేశామని వివరించారు. ఎవరైనా ఆసక్తి కలిగిన వారు ఈ కార్యక్రమంలో వాలంటీర్ గా సేవలందించాలనుకుంటే 9958810372 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. తమకు ఎటువంటి బ్రాంచ్ లు లేవని, కేవలం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలో రిలయన్స్ మార్ట్ వద్ద మాత్రమే ఇస్కాన్ మందిరం వుందని స్పష్టం చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన..



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఐకెపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మదనపల్లి డాక్టర్ అగర్వాల్ దృష్టి ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు డాక్టర్ నిరంజన కుమార్ రెడ్డి తెలిపారు. 67 మంది కి కంటి పరీక్షలు నిర్వహించి అందులో 40 మందికి ఆపరేషన్లు చేయడానికి ఎంపిక చేశారు. ఆపరేషన్లు ఎంపికైన వారికి మదనపల్లె అగర్వాల్ కంటి వైద్య ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆపరేషన్లు అవసరమైన వారు ఆధార్ కార్డు, హెల్త్ కార్డు తప్పక తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎంపీపీ శ్యామల కోటిరెడ్డి, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా,ఏపిఎం గంగాధర్ లకు ఇమ్యానిల్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సిబ్బంది కళ్యాణి, అన్విత సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కై చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### - సిహెచ్ ఓ హరి చందన - ఏయన్ యం చంద్రకళ

**దువ్వూరు, మేజర్ న్యూస్** :మండల పరదిలోని చిన్నసింగనపల్లె పంచాయతీ లోని చిన్నసింగనపల్లె,గొల్లపల్లె, యల్లాలుకొట్టలు గ్రామం లలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని చిన్న సింగనపల్లె సిహెచ్ఓ హరి చందన, ఏయన్ యం చంద్రకళ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు తీసుకోవాలని చిన్నారులకు తెలిపారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఈ నెల 24వ తేదీన మరల ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ వెంకటరెడ్డి విద్యార్థుల విజయకేతనం

### - అభినందించిన ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి,డైరెక్టర్ హేమంత్ కుమార్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని శ్రీ వెంకటరెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం నేషనల్ టెస్ట్ ఏజెన్సీ (ఎన్టీఏ) వారు విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ - 2026 ఫేజ్ - 1 ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు.మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి,డైరెక్టర్ హేమంత్ కుమార్లు మాట్లాడుతూ జెఈఈ మెయిన్స్ ఫలితాలలో వి.ముగ్ధ మేఘన 95.92,ఎన్.రామచరణ్ రెడ్డి 91.74,ఎం.అఫ్తాన్ భేగ్ 89.82,పి.గమ్య శ్రీ 87.16,సి.స్పందన 87.01 పర్సంటైలుతో అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు.కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా జాతీయస్థాయి పోటీ పరీక్షలలో తమ విద్యార్థులు రాణించడం గర్వంగా ఉందన్నారు.ప్రతి ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలతో పాటు జెఈఈ మెయిన్స్,అడ్వాన్సుడ్ ఫలితాలలో రాష్ట్ర,జాతీయస్థాయి ర్యాంకుల సాధిస్తూ సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని కొనియాడారు.ఇంతటి గొప్ప ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ,ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.ఇదే స్ఫూర్తితో పనిచేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు అందుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు.జెఈఈ అడ్వాన్సుడ్ ఫలితాల్లోనూ ఈ విద్యార్థులు చరిత్ర సృష్టించి జాతీయ స్థాయి సంస్థలైన ఐఐటి,ఎన్ఐటిలలో సీట్లు



సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం

### మన ఆరోగ్యం మన భద్రత మన చేతిలో..

చిట్వేలి, మేజర్ న్యూస్ : పి.యం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చిట్వేల్ యందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు మాట్లాడుతూ "ఆరోగ్యవంతమైన బాల్యం- బలమైన భవిష్యత్తు కోసం" ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ నమిలే మాత్రలను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ ఆల్బెండజోల్ టాబ్లెట్లను తీసుకోవడం ద్వారా విద్యార్థులలో ఆకలి పెరుగుతుందని,రక్తహీనత తగ్గుతుందని ,బరువు మరియు ఎత్తు సరిగా పెరుగుతారని,చదువులో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. చిట్వేల్ ప్రాథమిక హెల్త్ కేంద్రం మెడికల్ ఆఫీసర్ అయిన డాక్టర్ సల్మా ఆదేశాల తో చిట్వేల్ ప్రాథమిక కేంద్రంలోని అన్ని స్కూల్ లలో మరియు అంగన్వాడీ సెంటర్ల లో

అదేవిదంగా ప్రయివేట్ స్కూల్స్ లో అల్బెండాజోలు టాబ్లెట్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సల్మా మాట్లాడుతూ ,ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం 6 నెలలకి ఒకసారి జరుగుతుంది అని ఈ టాబ్లెట్ వేసుకోవడం వలన కడుపులో నులిపురుగులు ఉంటే చనిపోయి బయటికి మలం ద్వారా వచ్చేస్తాయి



అని తెలియచేసినారు. అలాగే ఈరోజు హాజరు కాని విద్యార్థులకు మ్యాప్ అప్ రోజు ఫిబ్రవరి 24వ తేదీన ఆల్బెండజోల్ టాబ్లెట్లు మింగించడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ సల్మా మరియు ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బండాజోలు టాబ్లెట్ లను వేసినారు. ఈ కార్యక్రమం లో విజయకుమారి, ధనలక్ష్మి, హెల్త్ సూపెర్వాజర్ ఇస్మాయిల్ బాషా, కల్పన, కృష్ణవేణి, ఆశలు లక్ష్మి దేవి, కన్యాకుమారి పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీల తో నిరసన తెలియజేస్తున్న వీఆర్ఏ వీఆర్వో లు..

బద్వేల్ మేజర్ న్యూస్ : రెవిన్యూ శాఖలో పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ వీఆర్, వీఆర్ఏలు బద్వేలు తహాశీల్దారు కార్యాలయం వద్ద మంగళవారం సంయుక్తంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం బద్వేల్ రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు భూముల రీసర్వేతో పాటు హౌస్ సర్వే చేయాలని ప్రభుత్వం తమపై అధిక ఒత్తిడి తెస్తోందిఅన్నారు.

దీంతో తమకు ఒత్తిడి అధికమైందని, కావున తమకు ఒకేసారి రెండు, మూడు పనులు కేటాయించడం సరికాదని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని జిల్లా వీఆర్ఎ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ జగదీశ్వర్రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏలు వీఆర్వో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా ఒకటో వార్డు అధ్యక్షుడిగా తమ్మిశెట్టి రామాంజులు

### - శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ 1వ వార్డు వైసిపి అధ్యక్షుడిగా తమ్మిశెట్టి రామంజులుని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో న్యాయం జరుగుతుందన్నారు.పార్టీ కోసం పనిచేసిన వారికి నూతన కమిటీలకు పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామన్నారు.రామాంజులు పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఒకటో వార్డు అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సారధ్యంలో పార్టీ బలోపేతమైన లక్ష్యంగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.నూతనంగా పదవులు చేపట్టిన వారు అంకితభావంతో పనిచేసి 2029లో వైసిపి తిరిగి అధికారంలోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ సి.ఆర్ చిన్నికృష్ణ,మాజీ ఎంపీటీసీ ఈశ్వర్ రెడ్డి,ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ మల్లికార్జున నాయకులు సబ్జి,డి.ప్రసాద్,వెంకట్ రెడ్డి,బావజాన్,మంజు,యశ్వంత్ రెడ్డి,హరి,రంజిత్,మధుకర్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,శ్రీ కంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సత్యాన్వేషణలో బ్రూనో బలిదానం పుస్తక ఆవిష్కరణ

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్; జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ రచించిన సత్యాన్వేషణలో బ్రూనో బలిదానం పుస్తక ఆవిష్కరణను మంగళవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయంలో వ్యవస్థాపక నాయకులు డాక్టర్ డి నరసింహ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక విజ్ఞాన శాస్త్ర పురోగతికి తొలి అమరుడు బ్రూనో అన్నారు. మత మౌఢ్యం పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో సైన్స్ కు, సైన్సు సంస్థలకు ఆటంకాలు ఎక్కువ అయ్యాయని, శాస్త్రీయ దృక్పథం ప్రజల్లో పెంచాలని అన్నారు. బ్రూనోను బలి తీసుకున్న ఫిబ్రవరి 17ను జనవిజ్ఞాన వేదిక వంటి సైన్స్ సంస్థలు సత్యాన్వేషణ దినంగా జరుపుతున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ అన్నారు. పుస్తక పరిచయాన్ని జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్ చేస్తూ వాస్తవాలను అంగీకరించని మత మూఢత్వం బ్రూనో ను బలితీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి సలహాదారులు గోపీనాథ్ రెడ్డి, డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, విరసం వరలక్ష్మి, జెవివి నాయకులు ప్రకాశ్, మధుసుధన్ రెడ్డి, రాజేశ్వరి, లక్ష్మినారాయణరెడ్డి, వెంకటయ్య, దేవానంద్, రవిబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే చేసిన అధికారులకు మినహాయింపు ఇవ్వాలి



దువ్వూరు, మేజర్ న్యూస్: మండలంలో రీసర్వే చేసిన అధికారులకు స్వర్ణ గ్రామ సర్వేకు మినహాయింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు దువ్వూరు తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందజేశారు.గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు రీసర్వేలో పాల్గొన్న వారికి స్వర్ణ గ్రామంలోని సర్వేలకు మినహాయింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు,ఎంపీడీవోలకు, పంచాయతీ సెక్రెటరీ ఆదేశించినప్పటికీ గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ సర్వేయరు లకు మినహాయింపు ఇవ్వడం లేదన్నారు. తహసిల్దార్ వీఆర్వోలకు, సర్వేయర్లకు డిడిఓ గా శాలరీలు మంజూరు చేసే విధానం ఇవ్వాలని, ఫీల్డ్ సిబ్బందికి స్వర్ణ గ్రామం అటెండెన్స్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల పోస్టులు ఫీల్ చేయాలని కోరారు.దువ్వూరు మండలంలోని విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు,వీఆర్ఏలు దువ్వూరు తాహసిల్దార్ కి రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు వినతిపత్రం సమర్పించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : విద్యార్థులకు మెరిగాన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగా చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పుస్తకాలు, స్టేషనరీ వంటివి ఇవ్వడం వలన విద్యార్థులకు కష్టపడి చదివేల ప్రేరేపిస్తాయని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పాఠశాల పీఎం శ్రీ పథకం కు ఎంపికైందని తెలిపారు. పీఎం శ్రీ పథకం కు ఎంపిక కావడంతో పాఠశాల అభివృద్ధి తోపాటు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు చంద్ర ఓబుల రెడ్డి లు పాల్గొన్నారు.



# ఒక మాత్రతో నులిపురుగులను నివారిద్దాం

### - ఎంపీడీవో సుబ్బారెడ్డి - డాక్టర్ సురేష్ బాబు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఒక మాత్రతో నులి పురుగులను నివారిద్దామని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి , ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు లు పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు మండలం పరిధిలోని కస్తూరిబాగాంధీ స్కూల్ మరియు చింతకుంట అంగన్వాడీ స్కూల్స్ పర్యవేక్షణలో భాగంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ స్కూల్స్ అంగన్వాడి సెంటర్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం జరపడమైనది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఆంజనేయ ఎంపీడీవో సుబ్బారెడ్డి, డాక్టర్ సురేష్ బాబు లు మాట్లాడుతూ మానవ శరీరంలో ఈ నులిపురుగులు ఉండటం వలన ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులకు రక్తహీనత, నీరసంగా ఉండటము తల తిరగడము కడుపునొప్పి రావడము మొదలగు లక్షణాలు ఉండటం వలన విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటు వంటి పాఠ్యాంశాలు సరైన రీతిలో అర్థం చేసుకోకపోవడం జరుగుతుంది.కావున ఈ నులిపురుగుల నివారణ కోసం కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తము గా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ ప్రోగ్రాము ను నిర్వహించబడునని పేర్కొనడ మైనది, ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఆరు



నెలలకు ఒకసారి నులి పురు గు లను నివారణ కోసము ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం తర్వాత మ్రింగించి నులి పురు గు ల నివారణకు తోడ్పడుతారని అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతను గురించి పరిసరాల పరిశుభ్రత గురించి చేతులు శుభ్రత గురించి ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ వివరించడ మైనది అనంతరము డాక్టర్ షేక్ రోషిని మాట్లాడుతూ ప్రతి విద్యార్థులకు ఆల్బెండ జోళ్ళు మాత్రలు ప్రాముఖ్యతను గురించి. వివరించడమైనది, ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ అందరు కూడా రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల పిల్లలకు అందరికి కూడా ఒకే రోజు ఒకేసారి ఈ మాత్రలు మింగించడం వలన నులిపురుగులు ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందకుండా కాపాడు కోవచ్చని చెప్పడమైనది. పిహెచ్ సి టార్గెట్ 9525 మంది కి గాను 9319 మంది కి మాత్రలు మ్రింగిశీచి 98% కంప్లిట్ చేసినట్లు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిని, డాక్టర్ హేమలత అప్తాలామిక్ ఆఫీసర్ చంద మౌళి, కస్తూరి బా గాంధి స్కూల్ ప్రిన్సిపాల్ బి. నాగలక్షుమ్మ, ఏ ఎన్ ఎం మాధవి,హెల్త్ సూపెర్వైసర్ శివ గంగ రాజు , ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు భారతీయ జనతా పార్టీ అండగా వుంటుంది

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : చిరు వ్యాపారులకు బిజేపి అండగా వుంటుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి తెలిపారు. మంగళవారం వారి, బిజేపి 2వ పట్టణ అధ్యక్షుడు పాలెం రెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో మునిసిపల్ దౌర్జన్యాలని అరికట్టాలని నిరసన చేపట్టారు. ఈ నిరసనలో భాగంగా దాదాపు గత నెల రోజులుగా ప్రొద్దటూరు పట్టణంలో చిరు వ్యాపారుల నుండి అక్రమ వసూళ్లపై భారతీయ జనతాపార్టీ తరపున పోరాడుతున్నా కానీ మునిసిపల్ కమీషనర్ దోపిడీని ఆపేయలేదని ఆరోపించారు. దీనికి నిరసనగా తాము కొత్త మార్కెట్ ను సందర్శించడం, గాంధీరోడ్డులో వుండే చికెన్, మటన్, చేప షాపుల దగ్గర జరుగుతున్న అక్రమ వసూళ్ల గురించి షాపుల యజమానులను అడిగి తెలుసుకున్నామన్నారు. అనంతరం బీజేపీ నాయకులతో పాటు, పట్టణ మాంసాహార షాపుల యజమానులు కలిసి మునిసిపల్ ఆఫీస్ కి ర్యాలీగా వెళ్లి మునిసిపల్ ఆఫీస్ ని ముట్టడి చేశారు. కమీషనర్ కి ఫోన్ చేస్తే ఎలాంటి స్పందనలేదని, సామాన్యుల దగ్గర దోచుకోవడం సరికాదని తెలిపారు. ఇలాంటి దౌర్జన్యాలకు చిరు



వ్యాపారులు భయపడొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.జయలక్ష్మి, సుధాకర్ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు మురళి రెడ్డి, ఒకటవ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర రావు, కో కన్వీనర్ గౌరీశంకర్, శివాలయం బోర్డు మెంబెర్ విక్రాంత్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వెంకట్ నాయుడు, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గురు, కంబగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి గురు రాజేష్, రవిశంకర్, మారుతీ, చరణ్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులి పురుగులను నివారించండి..

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మండలం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ అండ్ ప్రైవేట్ స్కూల్లో నందు మంగళవారం జాతీయ నుల్లు పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య మండల ఎడ్యుకేషన్ అధికారి మరియు మండల మండల అభివృద్ధి అధికారి మరియు ఆరోగ్యశాఖ మండల వైద్యాధికారులు పట్టణం వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, నులిపురుగులు ఏ విధంగా వ్యాప్తి చేదునుఅని విద్యార్థులకు వివరిస్తూ వాటి నివారణ కోసము ఆల్బెండజోలు టాబ్లెట్స్ మింగుటవలన అరికట్టవచ్చు అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రతను గురించి వ్యక్తిగత పరిశు భ్రత గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వైద్యాధికారి డాక్టర్ జి రాజేష్ కుమార్ తెలియజేయడమైనది అనంతరము చెన్నకేశంపల్లి ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తర్వాత మ్రింగించడమైనది. ఈ కార్యక్రమంలో బద్వేల్ డివిజనల్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి మల్లేష్ అకస్మికంగా పాఠశాలను , అంగనవాడి కేంద్రాల నందు అలబెండజోల్ మాత్రలు మింగించు చేతులు శుభ్రతను గురించి మరియు అడ్వర్స్ ఈవెంట్ గురించి పర్యవేక్షించడమైనది ఈ కార్యక్రమం నందు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ప్రమీల మండల వైద్యాధికారులు డాక్టర్ జి రాజేష్ కుమార్ డాక్టర్ వినయ్ కుమార్ డాక్టర్ శ్రీనివాసులు మరియు మండల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శర్మ బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సింహారెడ్డి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయు రాల్లో హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు ఏఎన్ఎం భానుమతి ఆశా కార్యకర్తల సుబ్బమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరు డిపోకు ఆదాయం

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి జాగారం సందర్భముగా ఆదివారం రాత్రంతా భక్తులను వివిధ దేవాలయాల ప్రాంగణాలకు తరలించిన తర్వాత పొద్దుటూరు డిపో ఆదాయం పెరిగిందని డిపో మేనేజర్ వెంకట గంగాధర్ వివరించారు. 11 ప్రదేశాలకు కలిపి 4183 కిలోమీటర్ల మేర 40 బస్సులు తిరిగాయని తెలిపారు. ఇందులో పొలతల, కన్య తీర్థం, అల్లాడు పల్లే, 11లక్షల 62 వేల 424 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు.

## ఇందిరా నగర్‌లో యువకుడు ఆత్మహత్య



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కడప జిల్లా, చింతకొమ్మదిన్నె మండలం ఇందిరానగర్‌లో విషాద సంఘటన చోటు చేసుకుంది. నిఖిల్ (28) అనే యువకుడు సోమవారం రాత్రి తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నిఖిల్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. సుమారు తొమ్మిది నెలల క్రితం అతని తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి మరణాన్ని జీర్ణించుకోలేక, ప్రతిరోజూ తండ్రితో తన బాధను పంచుకుంటూ ఉండేవాడని, "తల్లి లేని లోటు భరించలేకపోతున్నాను... ఆమె లేకుండా బ్రతకడం ఎందుకు?" అంటూ వేదన వ్యక్తం చేసేవాడని తండ్రి కన్నీటి పర్యంతమై తెలిపాడు. అయితే అతని మాటలను సాధారణ బాధగా భావించి పెద్దగా పట్టించుకోకపోవడంతో, సోమవారం రాత్రి ఈ దారుణానికి పాల్పడ్డాడు. గమనించిన తండ్రి వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బలరామిరెడ్డి, నారాయణలపై కేసు నమోదు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల పట్టణం రెడ్డి నగర్ కు చెందిన మద్ది కాయల బలరామిరెడ్డి, అలాగే పోరుమామిళ్ల పట్టణము ఎస్టీ కాలనీకి చెందిన కావేటి నారాయణ అను వ్యక్తులు వారి పేరు మీద తప్పుడు ధ్రువపత్రాలను చూపించి, మోసపూరిత మాటలు చెప్పి పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలం ఉన్న ఎ3.74 సెంట్ల భూమిని కలసపాడు మండలం చింతల పల్లె గ్రామానికి చెందిన ఆకుల సత్యనారాయణ కు రిజిస్టర్ చేయిస్తానని నమ్మించి మోసం చేసి 1,30,90,000/- రూ"లకు విక్రయించి, ఈ భూమికి గాను అడ్వాన్సుగా 45,00,000/- రూ"ల డబ్బును ఆకుల సత్యనారాయణ వద్ద తీసుకొని భూమిని రిజిస్టర్ చేయలేదని 17 వ తేది (మంగళవారం)న పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ కి వచ్చి ఎస్సై హనుమంతు కు ఫిర్యాదు చేయగా మద్ది కాయల బలరామిరెడ్డి మరియు కావేటి నారాయణ లపై ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# జిల్లాలోని గనుల నిర్వహణపై దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప,మేజర్ న్యూస్: జిల్లా ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైనింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రంలోని వివిధ రకాల ఖనిజ వనరుల లభ్యత, గనుల నిర్వహణ సంబంధిత అంశాలపై.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సంబందిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్టేట్ లెవెల్ కో ఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. ప్రస్తుతం జిల్లాలో నిర్వహణలో ఉన్న ప్రధాన ఖనిజ నిక్షేపాలు, గనుల స్థితి గురించి రాష్ట్ర సీఎస్ వారికి వివరించారు. సిఎస్ వీసీ ముగిసిన అనం'రం సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో జిల్లాలో ఖనిజ వనరులు, మైన్స్ నిర్వహణ బ్లాకుల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అపారమైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, వాటిని జిల్లా ఆర్థిక వనరుగా సద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని ప్రధాన ఖనిజ వనరు అయిన.. యురేనియం బ్లాక్స్ లోని తుమ్మలపల్లె (1 & 2), కనంపల్లి లతో పాటు ఇనుప ఖనిజం బ్లాక్ లోని మిన్నయ్యగారిపల్లె (జూ) మైన్స్ కు సంబంధించి విస్తరణలో భాగంగా.. రెవెన్యూ మరియు అటవీ భూముల రికార్డుల మధ్య వ్యత్యాసం గురించి మాట్లాడుతూ.. రెవెన్యూ, అటవీ భూమి రికార్డుల ప్రకారం మైన్స్ కేటాయింపు స్థలాలు యొక్క విస్తీర్ణం చట్టబద్ధంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయం, సహకారంతో ఆవశ్యకమైన భూ రికార్డు ధృవపత్రాల జారీకి చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి సుబ్రమణ్యం, మైన్స్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, రాయల్టీ ఇన్స్పెక్టర్ లు ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం

### - కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

### - చిన్నారి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుంది - శ్రీరామ్ చినబాబు,నాయకులు భరోసా

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చిన్నారి రిషక ప్రియను హత్యచేసిన కులవర్ధన్ ను ఎన్ కౌంటర్ చేసే వరకు మృతదేహాన్ని అప్పగించమని స్థానికులు పెద్దఎత్తున అడ్డుకోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించడం పోలీసులకు సాధ్యపడలేదు. దీంతో సాయంత్రం కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆరంగ్రేటం చేసి,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణితో కలిసి చిన్నారి తల్లిదండ్రులతో మాట్లాడి ఖచ్చితంగా నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. మీ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు చిన్నారి తల్లిదండ్రులతో మాట్లాడి చట్టానికి సహకరించాలని,పక్కా ఆధారాలతో నిందితుడికి శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా హోమ్ మంత్రి అనిత,మంత్రి నారా లోకేష్ బాబుతో ఫోన్లో మాట్లాడించారు. వారు మీకు న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించేందుకు మార్గం సుగుమం అయ్యింది. ఆ వెంటనే పోలీసు బలగాలు మోహరించి జనాన్ని కట్టడి చేయడంతో ఫోరెన్సిక్ నిపుణులు,క్లూస్ టీమ్ చిన్నారి మృతదేహం ఉన్న గదిలోకి వెళ్లి ఆధారాలను సేకరించారు. గట్టి పోలీస్ బందోబస్త్ నడుమ చిన్నారి రిషికప్రియ



మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

### బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం

బాధిత కుటుంబానికి జరిగిన అన్యాయం పూడ్చలేనిదని,నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే హోమ్ మంత్రి అనిత,యువ మంత్రి నారా లోకేష్ బాబుతో మాట్లాడడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లిందని,నిందితున్ని చట్టపరంగా శిక్షించి,కుటుంబానికి న్యాయం చేసి ఆదుకుంటామని మంత్రులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.